ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 31.05.2025 | సంపుటి :11 సంచిక : 312 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడిపింది

బ్రహ్మోస్ దెబ్బకు చిగురుటాకులా వణికింది

- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి చేసింది
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే గట్టి బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- కాన్పూర్ సభలో ప్రధానమంత్రి మోడీ ప్రసంగం

కాన్పూర్(జనంసాక్షి):

ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను

మిగతా 2లో..

"ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత స్వదేశీ ఆయుధాలు, మేక్ ఇన్ ఇండియా సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసింది. భారత ఆయుధాల్లోని బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగం లోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించింది. ఈ బలం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం నుంచి లభించింది. ఒకప్పుడు తన భద్రత కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేది. దానిని మార్చేందుకు మేము కృషి చేశాం. మన రక్షణ అవసరాలు, ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కా కుండా దేశ ఆత్మగౌరవానికి కూడా స్వావలంబనగా ఉండటం చాలా ముఖ్యం. అందుకే మేము ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని నిర్వహిస్తున్నాం." - ప్రధాని మోదీ

భారాస బీజేపీలో విలీనం ఖాయం

కాళేశ్వరంపై మళ్లీ కుమ్మక్కయ్యారు

ఈటల, హరీశ్‌రావులు కలిసి కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారు
కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నారు

హైదరాబాద్,మే 30(జనంసాక్షి):

కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 2లో..

సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదు. ఆమె గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళి అని మెచ్చుకున్నారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటీ? భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

- ఒక్క సర్జికల్ స్ట్రయిక్స్ చేసి అదేపనిగా గొప్పలు చెప్పుకుంటున్నారు
- అప్పట్లో ఇందిర వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ గొప్పలకు పోలేదు
- ఆమె గొప్పతనాన్ని వాజ్‌పేయీ కూడా గుర్తించి అపరకాళి అని మెచ్చుకున్నారు
- అలాంటి గొప్పనేతతో మోదీకి పోలికేంటీ?
- ట్రంప్ ఒత్తిడితో పాకిస్థాన్‌తో యుద్ధం విరమించడం దారుణం
- భారాసతో దోస్తీని అడ్డుకున్నందుకే 'బండి'ని అధ్యక్ష పదవి నుంచి తొలగించారు
- భాజపా నేతల ప్యాకేజీల గురించి ఆ పార్టీ నేత రాజాసింగే చెబుతున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు.. 2.10లక్షలు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి.

మిగతా 2లో..

అవినీతిని సహించేది లేదు

అలసత్వాన్ని వీడాలి

- అర్హులకే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించాలి
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో కలెక్టర్లదే ముఖ్యపాత్ర
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- యాసంగిపంటలోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు
- వానా కాలం పంటలకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి
- పాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేస్తాం
- సూర్యాపేట సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వానాకాలం సీజన్ లో రికార్డ్ సృష్టించిన ధాన్యం దిగుబడి యాసంగి సీజన్ లోనూ అదే రికార్డు పునరా వృతం అయ్యిందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతాంగం పట్ల అనుసరించిన విధానాలే రికార్డు స్థాయిలో పంట దిగుబడికి తార్కాణమన్నారు.శనివారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కలసి ధాన్యం కొనుగోళ్లు, వానాకాలం సీజన్ వ్యవసాయ ప్రణాళికలు, ఇందిరమ్మ ఇళ్ళు,భూ భారతి, నీటిపారుదల రంగంపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముందెన్నడూ లేని రీతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ జరగనంత దిగుబడి ఈ సంవత్సర కాలంలో వానాకాలం, యాసంగి సీజన్ లలో వచ్చిందని ఒక్క మాటలో చెప్పాలి అంటే ఇది ఆల్ టైం రికార్డ్ గా ఆయన అభివర్ణించారు. తెలంగాణా రైతాంగం పండించిన పంటలో చివరిగింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు.రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన సుస్పష్టం చేశారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న చారిత్రత్మక నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 10,665 కోట్లను వ్యయం చేసి అర్హులైన నిరుపేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.పేదల ఆకలిని తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మకమైన నిర్ణయం సన్నబియ్యం పంపిణీ అన్నారుఅప్పటి వరకు అందించిన దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించక పోగా పక్క దారులు పట్టి అనేక అక్రమాలకు తెర లేస్తుండడంతో గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులలో నీటి సామర్థ్యం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అంకురార్పణ చుట్టిందన్నారు.బి.ఆర్ ఎస్ పాలనలో భ్రష్టు పట్టిన నీటిపారుదల రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు.అందులో

మిగతా 2లో..

2014- 2023 చిత్రాలకూ
గద్దర్ అవార్డులు



బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు ప్రకటించిన మురళీమోహన్

హైదరాబాద్(జనంసాక్షి):2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులను సినీ నటుడు మురళీమోహన్ శుక్రవారం వెల్లడించారు. 2014 సంవత్సరానికి గాను ఉత్తమ తొలి చిత్రంగా రన్ రాజా రాన్ ఎంపికైంది.

మిగతా 2లో..

తాజా రాజకీయ పరిణామాలపై
కేసీఆర్‌తో హరీశ్ భేటి

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై సుదీర్ఘ చర్చ
- కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు రాజకీయకక్షే
- రాష్ట్ర ప్రభుత్వంపై గులాబీ బాస్ విమర్శలు

గజ్వేల్(జనంసాక్షి):కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు.

మిగతా 2లో..

'కాళేశ్వరం' ఇంజనీరింగ్ అద్భుతం

ఇది చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సమానం

- సంపద సృష్టి, పంపిణీలో దేశంలో తెలంగాణదే అగ్రస్థానం
- 9 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన విదేశాలకు ఆదర్శం
- గ్లోబల్ టెక్ హబ్‌గా హైదరాబాద్- బీఆర్ఎస్ సాధించిన విజయం
- మిషన్ భగీరథతో దేశంలో తొలిసారి కోటి ఇండ్లకు సురక్షిత తాగునీరు
- లండన్ బ్రిడ్జ్ ఇండియా ఇండియా వీక్ సదస్సులో కేటీఆర్

లండన్(జనంసాక్షి):ధృడ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ నిరూపించిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం? అన్న అంశంపై లండన్ బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, పాలసీలపై తన అనుభవాలు, ఆలోచనలను ఈ సదస్సులో కేటీఆర్ పంచుకున్నారు. సంపదను సృష్టించడంతో పాటు దాన్ని సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలో ప్రత్యేకంగా

మిగతా 2లో..

సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా?

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా?
- పిపోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా?
- పాక్‌కు మద్దతుగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,మే 30(జనంసాక్షి): భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి

ఏళ్లుగా కాశ్మీర్ రావణకాష్టంలా రగులుతోంది

ఆనాడే ఇందిర పిపోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు

రేవంత్ వ్యాఖ్యలు దారుణం ఎంపి ఈటల

హైదరాబాద్(జనంసాక్షి):

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కా దా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ

మిగతా 2లో..

చత్తీస్‌గఢ్‌లో ఐఈడీ పేలుడు

ముగ్గురు గ్రామస్థులకు తీవ్ర గాయాలు

చర్ల:(జనంసాక్షి):చత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలుడులో శుక్రవారం ముగ్గురు గ్రామస్తులు గాయపడ్డారు.నేషనల్ పార్క్ ప్రాంతంలోని బండేపారాలో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈ డీ ను ప్రమాద వశాత్తూ తొక్కడంతో ఈ ప్రమాదం జరిగింది . ఎర్రగుఫా, పారా గ్రామానికి చెందిన ముగ్గురు పని కోసం బండేపారాకు వెళుతున్నారు.

మిగతా 9లో..

మరో పదేళ్లయినా పాక్ కోలుకోదు

- ఆపరేషన్ సిందూర్‌తో దాయాది పీచమణిచాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన

శ్రీనగర్(జనంసాక్షి): పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు.

మిగతా 2లో..

విద్యార్థి వీసా స్లాట్ల నిలుపుదల
తాత్కాలికమే

అందుబాటులోకి వచ్చే విషయమై ప్రతీరోజూ చెక్ చేసుకోండి : అమెరికా

వాషింగ్టన్(జనంసాక్షి):విదేశీ విద్యార్థులకు సంబంధించి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను ట్రంప్ యంత్రాగం ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇది తాత్కాలికమేనని, త్వరలోనే ఈ స్లాట్లు ఓపెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఇందుకోసం విదేశీ విద్యార్థులు స్లాట్ బుకింగ్ అందుబాటులోకి వచ్చే విషయమై తరచూ చెక్ చేసుకోవాలని సూచించింది."ప్రస్తుతానికి కొంత ఆలస్యం కావచ్చు. అయితే, స్లాట్లు ఎప్పుడు ఓపెన్ అవుతాయనే విషయాన్ని తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని సూచిస్తున్నా. ఎప్పుడు అందుబాటులోకి వస్తాయనే విషయాన్ని కచ్చితంగా చెప్పనప్పటికీ.. సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది" అని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు

మిగతా 9లో..

మా నీళ్లు మాకు ఇవ్వాల్సిందే..

సింధూ జలాలపై మరోసారి పాక్ ఆర్మీచీఫ్ ప్రేలాపనలు

ఇస్లామాబాద్(జనంసాక్షి):

సింధూ జలాలే పాక్‌కు ఎర్రగీత అని.. దానిపై ఎటువంటి రాజీ లేదని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ మరోసారి ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ప్రధాన అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. "నీరే పాకిస్థాన్ రెడ్‌లైన్.. 24 కోట్ల మంది దేశవాసుల ప్రాథమిక హక్కు అయిన దానిపై ఎటువంటి రాజీని అనుమతించం. కశ్మీర్‌పై ఎటువంటి ఒప్పందాలు సాధ్యం కావు. కశ్మీర్‌ను మేం ఎప్పటికీ మర్చిపోం. నేను ప్రస్తుతం ఈ స్థితిలో ఉన్నానంటే అది మా తల్లిదండ్రులు, టీచర్ల వల్లే. పాకిస్థాన్ గాథను కచ్చితంగా

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
31.05.2025

తాజా రాజకీయ పరిణామాలపై

కేసీఆర్‌తో హరీశ్‌భేటి

నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు.కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 2.10లక్షల మంది

కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు.

సుంకాల నిలుపుదల తీర్పు రాజకీయ పక్షపాతమే

ఫెడరల్ కోర్టు జడ్జీలపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్(జనంసాక్షి):లిబరేషన్ డే సుంకాలకు లైన్ క్లియర్ అయినప్పటికీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోపం చల్లారలేదు. తన ప్రభుత్వం విధించిన సుంకాలు అమలుకాకుండా మాన్‌హట్టన్ ట్రేడ్ కోర్టు నిలుపుదల చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ తీర్పు రాజకీయ పక్షపాతంతో కూడుకున్నదని, అధ్యక్షుడి అధికారాలను న్యాయమూర్తులు అణగదొక్కారని మండిపడ్డారు.''అంతర్జాతీయ వాణిజ్యపు న్యాయస్థానం అమెరికాకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అదృష్టవశాత్తూ.. మాన్‌హట్టన్ వాణిజ్యపు న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను నిలుపుదల చేయాలని 11 మంది న్యాయమూర్తులతో కూడిన ఫెడరల్ సర్క్యూట్ కోర్టు ఆదేశించింది. అసలు ఆ ముగ్గురు న్యాయమూర్తులు(మాన్‌హట్టన్ బెంచ్) ఎక్కడి నుంచి వచ్చారు?. అమెరికాకు తీవ్ర నష్టం చేకూర్చే పనిని చేయడం వాళ్లకు ఎలా సాధ్యమైంది?. ఇదంతా ట్రంప్‌పై ద్వేషంతో చేసిందే. ఇది తప్పుడు చర్య. రాజకీయ పక్షపాతంతో కూడుకున్నదే" అని ఆయన ఓ పోస్ట్ చేశారు.ఏప్రిల్ 2న లిబరేషన్ డే పేరుతో ట్రంప్ పలు దేశాలపై సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ తన అధికార పరిధిని అతిక్రమించారని, దేశ వాణిజ్య విధానం తన వెర్రి ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలని కోరుకుంటున్నారంటూ అమెరికా అంతర్జాతీయ వాణిజ్య కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన మాన్‌హట్టన్ వాణిజ్య న్యాయస్థానం సుంకాల విధింపునకు కత్తెర వేసింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం కింద అధ్యక్షుడికి ప్రపంచదేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉంటుందని తేల్చిచెప్పింది. అయితే.. సుంకాలకు సంబంధించి ప్రస్తుతం పలు దేశాలతో చర్చలు జరుగుతున్నాయనే విషయాన్ని ట్రంప్ సర్కారు కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ ట్రేడ్ డీల్స్‌ను ఖరారు చేసుకునేందుకు జులై 7 వరకు గడువు ఉందని, అప్పటివరకు దీన్ని చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని కోర్టును కోరింది. కానీ,ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ చేసిన అన్ని వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో.. ''టారిఫ్ అధికారం వల్లనే ఇటీవల భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ట్రంప్ సాధించగలిగారు'' అని న్యాయధికారులు కోర్టుకు తెలిపారు. కానీ, ఈ వాదనలను కోర్టు తోసిపుచ్చింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలు అమలుకాకుండా నిలుపుదల చేసింది. అయితే.... మాన్‌హట్టన్ కోర్టు ఆదేశాలపై ట్రంప్ సర్కారు అప్పీల్ దాఖలు చేసింది. గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) విచారణ జరిపిన న్యాయస్థానం.. ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. దీనిపై జూన్ 5లోగా ఫిర్యాదుదారులు, జూన్ 9లోగా ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లు స్పందించాలని స్పష్టం చేసింది.

సైన్యం సాహసాన్ని తక్కువ చేయడం సరికాదు

అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్ఠంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ర్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా సరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివోకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివోకె అంశం ఇంకా రావణ కాష్ఠంగా రగులుతూనే ఉందని అన్నారు.

పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపింది

మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతానని మాటిచ్చా..

పట్నా,(జనంసాక్షి): పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చా నని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు.

'కాళేశ్వరం' ఇంజనీరింగ్ అద్భుతం

నిలిపిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు. కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్న కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతిశీల పనులు స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఎవరు చేయలేదన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ అద్భుతంగా వివరించారు. వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు హాజరైన ఈ సదస్సులో మాట్లాడిన కేటీఆర్, తలసరి ఆదాయంలో 12వ స్థానం నుండి మొదటి స్థానానికి ఎలా ఎదగవచ్చో తెలంగాణ నుండి భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు నేర్చుకోవచ్చన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందన్నారు కేటీఆర్. వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్న ఈ సదస్సులో మాట్లాడిన కేటీఆర్, ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకునే చైనాలోని త్రీ గార్జియస్ డ్యామ్ కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద బహుళ ఎత్తిపోతల పథకం కాళేశ్వరంతో 80 మీటర్ల సముద్ర మట్టపు ఎత్తు నుంచి 600 మీటర్ల ఎత్తుకు నీళ్లను తీసుకునిపోయి ప్రతీ సీజన్ కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. ఇండియా లాంటి ప్రజాస్వామ్య దేశంలో ఒక ప్రాజెక్టును నిర్మించడం చాలా కష్టం అన్న కేటీఆర్, అందుకు కావలసిన అన్ని రకాల అనుమతులను తీసుకొని, ప్రాజెక్టుతో నష్టపోతున్న నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం 3 సంవత్సరాల కాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామన్నారు. ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉన్న ఇండియాలో ప్రతీ ఇంటికి శుద్ధిచేసిన తాగునీటిని అందించడం స్వప్నంగానే ఉన్న సమయంలో, కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం దేశంలోనే తొలిసారి కోటి ఇండ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించిందన్నారు. దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఉపరితల నీటి వనరులతో ప్రతీ ఇంటికి శుద్ధిచేసిన తాగునీటిని ఇప్పటికీ అందించడం లేదన్నారు. తలసరి ఆదాయంలో 156% వృద్ధిని ఒక్క దశాబ్ద కాలంలోనే సాధించిన రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందంటే అది తెలంగాణ ఒక్కటే అన్నారు కేటీఆర్. 2014లో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిశీల విధానాలతో 2023 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల కారణంగా మైక్రోసాఫ్ట్, అమెజాన్ ,ఫేస్బుక్ తో పాటు ప్రపంచంలోని ప్రఖ్యాత టెక్ కంపెనీలు అమెరికా తర్వాత తమ అతిపెద్ద క్యాంపస్లను హైదరాబాదులో నెలకొల్పాయని కేటీఆర్ చెప్పారు. కార్పొరేట్ సంస్థల్ని హైదరాబాద్ కు ఆహ్వానించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించామన్నారు.

జూరాలకు కొనసాగుతున్న వరద ఉధృతి

5 గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల

జోగులాంబ గద్వాల **(జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా జూరాల జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 60వేల క్యూసెక్కులు ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండగా 5 గేట్లు ఎత్తి 38,824 క్యూసెక్కులు నీటిని శ్రీశైలానికి విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టుపూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.470 మీటర్లు. పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు. జూరాల జలాశయంలో ప్రస్తుత నీటినిల్వ 7.627 టీఎంసీలు. నెట్టెంపాడు లిఫ్ట్? ఇరిగేషన్ కింద 15 వేల క్యూసెక్కులు విడుదలు చేశారు.కుడికాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటి విడుదల : జూరాల కుడి కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. కుడి కాలువ గేట్లకు పూజలు చేసిన అనంతరం నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి వానలు ఎక్కువగా కురవడంతో జూరాలకు వరదనీరు వచ్చి చేరిందని, దీంతో కాలువలకు నీటిని విడుదల చేసుకుంటున్నామని అన్నారు. 18 ఏళ్ల తర్వాత ఎండాకాలంలో జూరాలకు వరదనీరు రావడం చాలా సంతోషకరమని అన్నారు.

75 ఏళ్లుగా కాశ్మీర్ సమస్య రావణకాష్ఠంలా రగులుతోంది

పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

భారాస బీజేపీలో విలీనం ఖాయం

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ర్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశంపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

ఈటల, హరీశ్‌రావు ఇద్దరూ కలిసి .. కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారు: మహేశ్‌కుమార్‌గౌడ్

సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు."భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారు" అని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు.

మరో పదేళ్లయినా పాక్ కోలుకోదు

పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భ

ఆపరేషన్ కగార్ దుర్మార్గం

- నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం
- బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత
- దళితులపై వివక్ష చూపుతున్న రేవంత్ రెడ్డి సర్కార్

మంచిర్యాల ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు.

మునీర్ మహోన్నత వ్యక్తి

ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతి చెందడంతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గౌతమి నగర్ లోని మునీర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మునీర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తన కలం తో ప్రభుత్వానికి ,ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు .

సీజ్‌ఫైర్ ప్రకటించాలి

- మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి
- 1న ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ (జనంసాక్షి) : సీజ్‌ఫైర్ ప్రకటించాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (షోయబ్ హాల్) బాగ్ లింగంపల్లి లో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని శాంతి చర్చల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్, కందిమల్ల ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు టి. హరీష్ రావు,తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ లతో పాటు వామపక్షాలకు చెందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య మాస్ లైన్ నాయకులు పోటు రంగారావు, ఎంసీపీ ఐ నాయకులు గాదగోని రవి, లిబరేషన్ నాయకులు రమేష్ రాజా, సిపిఐ ఎం ఎల్ నాయకులు ప్రసాదన్న, ఆర్ ఎస్ పి నాయకులు జానకి రాములు, ఎస్‌యూసీఐ నాయకులు మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు సురేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొంటారు.

పోలీసుల పహారాలో బోర్గాం

ముధోల్, మే 30(జనం సాక్షి) : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని బోరిగాం కు వేళ్ళే దారులన్ని ప్రస్తుతం పోలీసుల పహారాలో ఉన్నాయి. బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహం పునప్రతిష్టించాలని దళిత సంఘాల నాయకులు శుక్రవారం ఇచ్చిన చలో బోరిగాం నేపథ్యంలో పోలిసులు వాహనాలను దారి మళ్ళీస్తున్నారు. శుక్రవారం ఉదయం బోరిగాం కు వాహనాలు యధావిధిగా నడిచాయి. మధ్యాహ్నం నుండి బోరిగాం కు వేళ్ళే విట్టోలి- ముధోల్ రోడ్డుకు పోలిసులు బారీ గేట్లు తో తాత్కాలికంగా రోడ్డు ను ముసి వేశారు .శాంతి భద్రతల పరిరక్షణ కు వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని పోలిసులు కోరారు. అత్యవసరం ఉంటే తప్ప వహనాలకు మినహాయింపు ఇవ్వడం లేదు. ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ వైపు వేళ్ళే వారు తరోడ ,ఎడ్ బిడ్ తాండా మీదిగా ,వేళ్ళాలని పోలిసులు సూచింస్తున్నారు. కొంతమంది వాహనదారులు వ్యవసాయ చేన్ల దారులతో తమ స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. ముధోల్ వైపు నుండి బోరిగాంకు ఆందోళనకారులు రాకుండా పోలిసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నారు.

బోరిగాం గ్రామంలో శుక్రవారం ఎస్పీ జానకి షర్మిల మకాం వేశారు. బుద్ధ విగ్రహం ప్రతిష్టాపన కోసం శుక్రవారం దళిత సంఘాల నాయకులు చలో బోరిగాం కు పిలుపునివ్వటంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పోలీసు బందోబస్తు ను ఎప్పటికప్పుడు అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, ఉపేందర్ రేడ్డి పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ సమస్య సున్నితంమైంది కావటంతో ఎస్పీ బోరిగాం గ్రామంలో ఉండి భద్రత ను స్వయంగా పర్యవేక్షింస్తున్నారు.

దళిత సంఘాలతో ధర్నాలు రాస్తారోకో

ముధోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని దళిత సంఘాలు 30న చలో బోర్గం నిరసన కార్యక్రమానికి తెలపడానికి దళిత సంఘాలు తోడై రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికి అక్కడ స్తంభింపజేసి నిరసన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

- 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టైరు పేలి బస్సు దగ్ధం

సూర్యాపేట, మే 30 (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు- ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ఇచ్చిన మాట నిలుపుకునేందుకే జీపీఓల నియామకం

- సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి
- జీపీఓల పరీక్ష ఫలితాలు విడుదల పట్ల హర్షం

హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల(జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వహించారు. శుక్రవారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్ల సంఘం సెక్రటరీ జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్, తెలంగాణ తహశీల్దార్ల సంఘం, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మహిళా విభాగాల రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాధ, సుజాత చౌహాన్, జీపీఓ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

- రూ.19 లక్షల విలువైన వస్తువులు ప్రయాణికులకు అందజేత

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : విధి నిర్వహణలో టీజీఎస్‌ఆర్టీసీ సిబ్బంది తమ నిజాయితీని నిరూపించుకున్నారు. బస్సుల్లో పొగొట్టుకున్న రూ.19 లక్షల విలువైన వస్తువులతో కూడిన బ్యాగ్‌లను ప్రయాణికులకు అందజేసి.. మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నెల 25న సూర్యాపేట-హైదరాబాద్ మార్గంలో వెళ్తోన్న బస్సులో ఒక ప్రయాణికురాలు తన బ్యాగ్‌ను మరిచిపోయారు. బస్సు సూర్యాపేట బస్ స్టేషన్‌కు చేరుకోగానే ఆ బ్యాగ్‌ను కండక్టర్ కె.అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్‌ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. ఆర్టీసీ అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోయారు. ఈ నెల 15న బస్సు ఎయిర్‌పోర్ట్ నుంచి లింగపల్లికి వస్తుండగా అల్విన్ క్రాస్ రోడ్ వద్ద ఆ బ్యాగ్‌ను డ్రైవర్ ముబిన్ గుర్తించారు. దానిని మియాపూర్-2 డిపో అధికారులకు హ్యాండోవర్ చేశారు. మరోక ఎయిర్ పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయాణికుడు బ్యాగ్‌ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ఒక ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నాయి. దానిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న జరిగిందీ ఘటన. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్-2 డిపోలకు చెందిన సిబ్బంది కె.అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్‌ను టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అభినందించారు. వారందరినీ హైదరాబాద్ బస్ భవన్‌కు పిలుపించుకుని ఉన్నతాధికారులతో కలిసి ఆయన సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పొగొట్టుకున్న రూ.19 లక్షల విలువైన బ్యాగ్ లను ప్రయాణికులకు అందజేయడం ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి నిదర్శమన్నారు. ఆర్టీసీ సిబ్బంది ఒకవైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మని శేఖర్, వెంకన్న, సీటీఎం (కమర్షియల్) శ్రీధర్, సీపీఎం ఉషాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

హైదరాబాద్,మే 30 (జనంసాక్షి) : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ఫ్లైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే

- పరస్పర విరుద్ధంగా వ్యాఖ్యలు..ఆరోపణలు
- కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినా కానరాని మార్పు

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. తాను పార్టీలో ఉన్నంత కాలం అది కుదరదన్న ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆరే తన నాయకుడుని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనంటూ కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ తెలంగాణ బీజేపీ నేతల తీరు మారడం లేదు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యలను పార్టీ నేతలే పట్టించుకోని పరిస్థితి. పార్టీకి నష్టం కలిగించేలా నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో ఎన్వీఎస్ ప్రభాకర్ కూడా జూన్ 2న బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. అంతేకాకుండా దుబ్బాక ఎంపీ రఘునందన్ కూడా జూన్ 2న ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీ పెట్టబోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ నేతల కామెంట్స్ సొంత పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. నేతల మధ్య ఏదైనా అభిప్రాయాలు ఉంటే మీడియాకు చెప్పే ముందు రాష్ట్ర నాయకత్వంతో పాటు- జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఇవి చేయడకుండా ఎవరి తోచిన విధంగా వారు మీడియా ముందుకు వెళ్లి మాట్లాడితే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందంటూ పార్టీ నేతలకు రెండు రోజుల క్రితం కిషన్ రెడ్డి చెప్పారు. అయితే కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ నేతలు పట్టించుకోవడం లేదా లేక పార్టీలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై పెద్ద ఎత్తున బీజేపీలో చర్చ జరుగుతోంది.

దాబాలో రూ.3 కోట్ల డ్రగ్స్ పట్టివేత

- ఇద్దరు అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూ.3 కోట్ల విలువ చేసే కేజీన్నర హెరాయిన్ను స్వాధీనం చేసుకోగా, రాజస్థాన్ రాష్ట్రంలోని నాగ్పూర్కు చెందిన వికాస్ సాహు అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడి నుంచి హెరాయిన్తో పాటు ఓపీఎం, పోపీ స్ట్రా, డ్రై గాంజాను స్వాధీనం చేసుకున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. సైబరాబాద్ సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపిన వివరాలు ప్రకారం, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి డ్రగ్స్ తెస్తున్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు ధూల్పేటకు చెందిన సలీం, జల్పల్లికి చెందిన రాజు, మధ్యప్రదేశ్కు చెందిన గణపత్లుగా గుర్తించారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. షాద్నగర్లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న వికాస్ సాహుతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో దాబా యజమాని సంజుభాయ్తో కలిసి వికాస్ గంజాయి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల అతడు మరణించడంతో దాబాను వికాస్ సాహు నిర్వహిస్తున్నాడు. దాబాకు వచ్చే వారికి కూడా డ్రగ్స్ విక్రయించినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు.

అవార్డుల ప్రకటనలో పారదర్శకతేదీ?

- సినీ దర్శకులు సయీద్ రఫీ ఆరోపణ

హైదరాబాద్ (జనంసాక్షి) : గద్దర్ అవార్డ్స్ కోసం అప్లై చేసిన సినిమాల్లో పనిచేసిన ఆర్టిస్టులు, టెక్నిషన్స్ సెలక్షన్ కమిటీ జ్యూరీ మెంబర్స్‌గా కూడా ఉండడం, కమిటీ వేసిన వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని సినీ దర్శకులు సయీద్ రఫీ అన్నారు. సభ్యులందరూ కలిసి మొత్తం సినిమాలను వీక్షించకుండానే, హాజరు అయినట్లు సంతకాలు పెట్టి వెళ్లిపోవడం, పట్టు పట్టి మరీ ఒక సినిమాకు అవార్డు వచ్చేలా ఒత్తిడి తేవడం పారదర్శకమా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజా ధనం వృధా అని, వీరి నిర్ణయం, ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు పెద్ద అవమానమని, తెలంగాణ సమాజం, తెలంగాణ ప్రభుత్వం జాగ్రత పడవలసిన సందర్భం ఇది అని పేర్కొన్నారు.

సౌదీ జైలు నుంచి విడిపించండి

హైదరాబాద్ (జనంసాక్షి) : సౌదీ అరేబియాలోని జిద్దాలో జైలు పాలయిన తన తండ్రి మియాపురం వెంకట స్వామిని విడిపించాలని అతని కుమారుడు సంతోష్ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేరిట వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రం పెద్దపల్లి పట్టణానికి చెందిన వెంకట స్వామి సౌదీ లోని యజమాని ఆరు నెలలుగా వేతనం ఇవ్వడం లేదని, కంపెనీ వదిలి పారిపోయినట్లు 'హురూబ్' అనే కేసు నమోదు చేశారని, న్యాయ సహాయం చేసి జైలు నుంచి విడిపించాలని తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి లను కలిసి గల్ఫ్ బాధితుడి కుమారుడు సంతోష్ కోరారు.

ప్రజావాణిలో 234 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 234 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 37, రెవెన్యూ శాఖకు సంబంధించి 44, హోం శాఖకు 18, ఇందిరమ్మ ఇండ్ల కోసం 55, మున్సిపల్ శాఖకు 18, ప్రవాసి ప్రజావాణి కి 01దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 60 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ కు ఉన్నత చదువుల కోసం ఒక శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని చిన్నారెడ్డిని కోరగా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణాకు ఫోన్ చేసి సమస్య వివరించి పరిష్కరించాలని చిన్నారెడ్డి సూచించారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
31 మే 2025
తెలంగాణ

ప్రపంచ శాంతిని రక్షించలేని ఐక్యరాజ్యసమితి

డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యూఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనడినాయి. ఉక్రెయిన్–రష్యా యుద్ధం, ఇజ్రాయెల్–గాజా (పాలస్తీనా) సంఘర్షణలు మానవ హక్కుల ఉల్లంఘనలు,మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే.వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికానే.

ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు,గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు, అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు,రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువ నీడ లేకుండా పోయింది.ప్రాణ భయంతో వృద్ధులు, స్త్రీలు,పోసి పిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయిల్ బాంబులతో ధ్వంసం అయ్యాయి. ఈ ఇజ్రాయిల్ కరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులు కట్టుకుని,చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్య దేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయిల్ సైన్యం రాక్షసత్వంతో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి , స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి.

ఐక్యరాష్ట్రాల సంస్థ బలహీనత:

ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్యసమితి సంస్థ నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యూఎన్. హెచ్. ఆర్ .సీ.) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ (యూఎన్. ఆర్. డబ్ల్యూ. ఏ.) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యూఎన్ యొక్క మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్‌లో సహాయాన్ని

తగ్గించవలసి వచ్చింది.

భద్రతా మండలిలో, అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్‌లో, బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ, అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ యొక్క శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్య సమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అయినా తన వీటో పవర్ తో అడ్డుకుంటుంది.

ఉక్రెయిన్–రష్యా యుద్ధం:

ఉక్రెయిన్–రష్యా యుద్ధంలో, ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి, రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో, అమెరికా రష్యాతో రియాద్‌లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్‌ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ యొక్క భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీ చేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి, మరియు నాటో యొక్క భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరాను మరియు ఆహార భద్రతను దెబ్బతీసింది.

ఇజ్రాయెల్–గాజా సంఘర్షణ:

గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్‌కు అనుకూలంగా మరియు పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను "మధ్యధరా రివియెరా"గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్ మరియు జోర్డాన్‌కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు, దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్ మరియు జోర్డాన్‌తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552 మంది పౌరులు మరణించారు, 111,629 మంది గాయపడ్డారు, చాలా మంది మహిళలు మరియు పిల్లలు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు.

పర్యావరణ ప్రభావం:

ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి, 92 శాతం గృహాలు మరియు 88 శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది.

చివరిగా... ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా యొక్క ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, మరియు ఇజ్రాయెల్‌కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ యొక్క ఆదర్శాలు మరియు లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్య దేశాలు సమిష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతి కోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి, లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.

డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

తెలంగాణ పోరాట యోధుడు మునీర్

ఒక స్ఫూర్తిదాయక జీవన గాథ

తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది యోధులు తమ జీవితాలను అర్పించి, సామాజిక న్యాయం, స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేశారు. అటువంటి వీరులలో మునీర్ ఒక ప్రముఖ పోరాట యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం జీవితాంతం పరితపించిన మునీర్ జీవితం సామాన్యులకు స్ఫూర్తిదాయకం. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ వ్యాఖ్యల ప్రకారం, మునీర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 70 వేల మంది కార్మికులను ఏకతాటిపైకి తెచ్చిన నాయకుడని, ఆయన జీవితం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతుందని స్పష్టమైంది.

మునీర్ జీవన ప్రస్థానం: సామాజిక న్యాయం కోసం అంకితం

మునీర్ జీవితం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కార్మికుల పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం. సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాడారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన యోధులలో మునీర్ ఒకరు. ఆయన నాయకత్వంలో సింగరేణి కార్మికులు ఏకమై, అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఈ పోరాటం కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక, ఆర్థిక సమానత్వం, కార్మికుల హక్కుల కోసం కూడా సాగింది. మునీర్ జీవితంలోని మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఆయన సామాన్య ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉండి, వారి సమస్యలను తన సమస్యలుగా భావించారు. కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి, వారి హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయం. తెలంగాణ ఉద్యమంలో ఆయన నాయకత్వం కార్మిక వర్గానికి ఒక దీపస్తంభంలా నిలిచింది. సింగరేణి కార్మికుల సంఘటనలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత సమాజంలోని అణగారిన వర్గాలకు ఒక స్ఫూర్తి కాంతిగా మిగిలిపోయింది.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసంజరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో మునీర్ వంటి యోధులు కీలక పాత్ర పోషించారు. నిజాం రాజ్యంలోని దౌర్జన్యాలు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు ఏకమై పోరాడిన సమయంలో మునీర్ నాయకత్వం ఒక కీలకమైన శక్తిగా నిలిచింది. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమంలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోయింది. ఆయన నాయకత్వంలో జరిగిన సమ్మెలు, ఆందోళనలు కార్మికుల ఐక్యతకు ఒక బలమైన ఆధారంగా నిలిచాయి.

మునీర్ జీవితం కేవలం పోరాట యోధునిగా మాత్రమే కాక, సామాజిక సంస్కర్తగా కూడా స్ఫూర్తిదాయకం. ఆయన సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధత ఈ రోజు కూడా తెలంగాణ ప్రజలకు ఒక ఆదర్శంగా నిలుస్తుంది. ఆయన జీవితం సామాన్య ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి, తమ హక్కుల కోసం పోరాడాలనే సందేశాన్ని ఇచ్చింది. మునీర్ వంటి యోధుల త్యాగాలు లేకపోతే, తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమయ్యేది కాదు. ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఈ రోజు కూడా తెలంగాణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఈ రోజు కూడా కార్మిక వర్గంలో ఒక గొప్ప ఆదర్శంగా కొనసాగుతోంది.

మునీర్ జీవితం మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది – సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడడం ఎంతో అవసరం. ఆయన జీవితం సమాజంలోని అణగారిన వర్గాలకు ఒక ఆశాకిరణంగా నిలిచింది. మునీర్ వంటి యోధుల త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆదర్శాలను ఆచరణలో పెట్టడం ఈ రోజు మనందరి బాధ్యత.

ఒక్క నిజం చెప్పండి!

వారిజాక్షులందు...అంటూ
ఒక కవి...ఎప్పుడెప్పుడు
బొంకవచ్చునో వివరించి
'అఘుము' అంటదన్నాడు!
వీళ్ళమోహాలు మందా!
ఈ 'మనువు' గాళ్ళకి–ఈ కవే
ఆదర్శమనుకుంటాను!

చెప్పేవి మొత్తం అబద్ధాలే!
అమెరికా చైనాతర్వాత
అభివృద్ధిలో మనమేనట!
జపాన్ ను మించిపోయామట!
వీళ్ళకోతలు తగలెయ్యా!
పేటల్లోకితండాల్లోకి వెళ్ళండి
పిట్టనుకొట్ట పొయిలో పెట్ట!
ఏ పూటకు ఆ పూట బతుకు!
పనిలేకపోతే ఆ పూట పస్తే!

దేశంలో సగంపైగా జనం
దరిద్రానికి అట్టడుగునే!
అదానీ అంబానీ లెక్కలొద్దు!
ఎండిపోయిన డొక్కలు చూడు!
చదువుల్లో చివరి స్థానం!
దరిద్రంలో మొదటి స్థానం!
ఇవి అంతర్జాతీయ సంస్థలు
చెప్పిననిజాలు కనుక్కోండి!
నాయకులారా!నమస్కారం!

'గోబెల్స్' ప్రచారం మానండి!
'కోట్ల' అబద్ధాలు ఆపండి!
కనీసావసరాలు తీర్చండి!
పదవులు, పెత్తనాలకోసం
అన్నీ అబద్ధాలే చెప్పాలా!
'ఒక్కనిజం చెప్పండి'–మరో
వందేళ్లకైనా బాగుపడతాం!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

ఒక హృదయపూర్వకమైన, ఉద్వేగభరిత లేఖలో, ఒక మహిళ తన స్నేహితురాలు జానూకు సమాధానం ఇస్తూ, ఆమె ఆందోళనకు కృతజ్ఞతలు తెలిపింది, కానీ తన స్వాతంత్ర్యాన్ని, తన జీవన ఎంపికల గురించి జోక్యం చేసుకునే ప్రశ్నలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తన గోప్యత, ఆర్థిక నిర్ణయాలు, సాంప్రదాయ వివాహం మరియు కుటుంబ వ్యవస్థను తిరస్కరించడాన్ని ఆమె ఉత్సాహంగా సమర్థించుకుంది, మహిళలను అణచివేసే పురుషాధిపత్య వ్యవస్థను విమర్శించింది. తన వృత్తి, పొదుపు, సామాజిక సేవలను హైలైట్ చేస్తూ, ఆమె సామాజిక అంచనాలను సవాలు చేస్తూ, మహిళలు స్వేచ్ఛగా జీవించగల, తమ లక్ష్యాలను సాధించగల, తీర్పు లేకుండా మద్దతు పొందగల కొత్త సాంస్కృతిక విధానం కోసం వాదిస్తుంది.

"తోడు నీడ"



" జానూ!

నీ సుదీర్ఘమైన లేఖ అందింది. నీ సంసారం ఒడిదొకులు తెలిసినయి. నా గురించిన నీ కన్సర్న్ కు, నాపై గల ప్రేమకు ధన్యవాదాలు.

నా గురించి నీకు అన్నీ తెలుసు. నువ్వే వాల్లకు చెప్పాల్సింది. నువ్వు వాల్ల తరఫున మల్లీ అడిగే సరికి కొంత ఇరిటేషన్ వచ్చింది. నేను ఎట్ల బతికితే వాల్లకెందుకు? నా ఇష్టం వున్నట్టు బతుకుత! నా ఇంట్లో విషయాలు వాల్లకెందుకు? వాల్ల ఇంటి విషయాలు నేను అడిగిన్నా? ఇంటింటికి మంటి పొయ్యే! తవ్వితే పెంకలెల్లుతయి. మా కుటుంబ సంస్కృతి మర్యాదలు గురించి వాల్లకెందుకు? బజారంత టాంటాం చేయటానికే కద!

నేను వాల్లందరిలాగ ఉద్యోగం చేస్తున్న. అందరితోటి కలిసి వుంటున్న. నాకు నచ్చిన మంచి చీరలు మంచి డ్రెస్ లు కట్టుకుంటున్న. జీతం పొదుపు చేసుకుంటున్న. గేటెడ్ కమ్యూనిటీలో కొన్న అపార్టుమెంటుకు వాయిదాలు కట్టుతున్న . చేతనైన కాడికి సోషల్ సర్వీస్ చేస్తున్న. భవిష్యత్ లో దేనికైనా పనికి వస్తదని ఒక 400 గజాల ప్లాటు వాల్లందరితో పాటు కొన్న. . అదొక పొదుపు. దాన్ని వాల్లకు అమ్మాలని అంటరు? ఎందుకు అమ్మాలి?అమ్మి ఆ పైసలు ఏం చేయాలె? రోజు రోజుకు ప్లాటు ధర పెరుగుతున్నది. ఇంకా పెరగక ముందే నా ప్లాటు కొట్టేయాలని వాల్ల పన్నాగం! పెళ్లి లేదు. పిల్లల్లేరు . ఏం చేసుకుంటద? అని అంటే నువ్వు చెప్పవా? ఆమెకు బోలెడు లక్ష్యాలున్నాయి. ఇది అమ్మి ఓ ఆశ్రమం కట్టాలనుకుంటున్నది. ఇంకో ఐదారేళ్లు ఆగితే రేటు బాగా వస్తుంది. అపుడు అమ్ముతానంటున్నది అని చెప్పాల్సింది. వాల్లకే అంత ఆశ వుంటే నాకెంత ఆశ ఉండాలి? ఒంటరి ఆడదాన్ని ! నా ప్లాటు ఎవరైనా ఆక్రమిస్తారు . దొంగ సంతకంతో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు అని బెదిరించడం తెలిసింది గని అట్లెట్ల మేం అందరం లేమా ? అని చెప్పలేక పోయిన్రు.

వాల్లకు స్వార్థం తప్ప మనకు మేలుచేసయాలని వుందంటవ? మనకు మేలు చేయాలనుకుంటే మాట్లాడే పద్ధతి ఇదేనా? నేను మీటింగులకు సెమినార్లకు పోతున్న. అందరిలో నేను ఎవరికన్నా తక్కువ కాదు. వాల్లకన్నా నాకున్న సర్కిల్ ఎంతో పెద్దది. పిచ్చి పిచ్చి వేషాలేస్తే మంచిది కాదని చెప్పు. అసలు వాల్ల ఉద్దేశం ఏంది? ఒంటరిది. అపార్టు మెంటు చాలదా? ఈ ప్లాట్ ఏం చేసుకుంటది అని అంటే అన్నీ వాల్లకు చెప్పాలా? నాకంటూ ప్రయివేటు లైఫ్, ప్రయివసీ ఏదీ వుండవద్దా? నాకంటూ లక్ష్యాలుండవద్దా?

" ఎవరైనా సరే! ఎవరిగురించైనా సరే! అన్ని విషయాలు తెలుసుకోవడం మంచిది కాదు."

వాల్లు నాకు ఏం చెప్ప దల్చుకున్నారు? వాల్లు చెప్పింది నేనెందుకు వినాలె! నేను చెప్పినట్టు వాల్లు వింటరా?

అసలు నువ్వు వింటావా? పెళ్లి చేసుకోకే! పెళ్లి చేసుకుంటే అన్ని కష్టాలు! ఆడపుటుక పుట్టినంక పెళ్ళయితే పిల్లలను కనక తప్పదు. ఇంటి పని వంట పని అరవ చాకిరి, మొగుడికి అత్తమామలకు, వింటికి వచ్చిన వారికల్లా చేయక తప్పుత లేదు అని నువ్వే బాధ పడుతున్నావు. ఆడవాల్ల కష్టాలన్నిటికి కారణం ఈ పురుషాధిపత్య కుటుంబ వ్యవస్థ. దానికి పెళ్లి అని ఒక పవిత్రత ఆపాదిస్తారు. ఆడది పెళ్లయ్యాక కుటుంబానికి బానిస. రోసీకి చెప్తే విన్నదా?

ఒకరు చాల్లే అంటే ఏవో చెప్పె!

. అటు పిల్లల మీద ప్రేమ. ఇటు మొగుడి మీద విసుగు కోపం. పోనీ ఇపుడైనా మొగున్ని వదిలేసి హాయిగా పిల్లలను సాదుకుంటూ బతకవచ్చు గద! ఆ ధైర్యం లేదు. మల్లా మనం సానుభూతి చూపాలె! చూపాలి! ఆ బాధ్యతలు, ఆ కుటుంబ హింస, గృహ హింస, మానసిక చిత్రహింస చూస్తూ నే వున్నాము. మనం ఏమైనా చేయగలమా? వాల్ల కుటుంబ వ్యవహారాల్లో తలదూర్చగలమా? మనకు చేతనైన కాడికి కౌన్సిలింగ్ చేస్తున్న . నువు కూడా చెపుతూనే వున్నవి.

జానూ! ఇక నా విషయం అడిగినవు. ఒక నూతన సంస్కృతి నిర్మాణం కావాలి. ఈ కుటుంబం పెళ్లి వ్యవస్థలో స్త్రీ నస్త్రీ స్వతంత్ర్యమరహతి అని మను స్మృతి కారుడు ధర్మశాస్త్రం పేర స్పష్టంగా చెప్పిండు. నేను మనువును వ్యతిరేకిస్త. హిందూ సంస్కృతి పేర మహిళలను అణిచి వుంచి చాకిరి చేయించుకునే ఈ వ్యవస్థ మారాలి. చాలా దేశాల్లో మార్పు వస్తున్నది. పెళ్లి పిల్లలు కుటుంబ వ్యవస్థ బాగా తగ్గి పోతున్నది. మహిళ తనను తాను నిరూపించుకుంటున్నది. తన మీద ఆస్తి హక్కుల టి ఎలాంటి హక్కులు లేని పరస్పరం గౌరవించుకునే సహజీవన వ్యవస్థ రూపుదిద్దుకున్నది. ఇండియాలో కూడ కొనసాగుతున్నది. వారికి కూడా చట్టం రక్షణ ఇస్తుందని సుప్రింకోర్టు తీర్పు ఇచ్చింది.

" ఇది నా శరీరం నా జీతం నా తెలివి, నా స్వేచ్ఛ నా ఇష్టాయిష్టాల మీద, నా శరీరం మీద పవర్ ఆఫ్ అటార్నీ మొగనికిచ్చి వాడు ఆడుమన్నట్టు ఆడాల్నా? ఎందుకే పెండ్లి? " అని యువతరం ఎదురు తిరుగుతున్నారు. పెళ్లి వల్ల ఆడదానికి శిక్ష తప్ప సుఖదేమున్నది? ఇది పురుషాధిపత్య సమాజం. ఎంత చేసినా ఎంత ప్రతిభ వున్నా మొగుడికింద రెండో శ్రేణి పౌరురాలివి . మన పెండ్లి వ్యవస్థ ఎట్లుందంటే మనమే ఓటేసి ఎన్నుకొని మననే తన్నిచ్చుకున్నట్టు !

అని నేటి యువత స్వయంగా ఆలోచిస్తున్నది. పెళ్లి పిల్లలు జీవితానికి అంత ముఖ్యమేమీ కాదు అనే తరం వచ్చింది. ఇలాంటి తరానికి మనం ధైర్యాన్నివ్వాలి. తోడు నీడగా ఉండాలి. మోసాలకు గురి కాకుండా చూడాలి. వారి జీవితాలకు, జీవిత లక్ష్యాలకు బాసటగా నిలవాలి. తల్లిదండ్రులకు దూరంగా బతుకుతున్నపుడు అవసరమైనప్పుడు మనంతోడున్నామని ఆశ్రయం కల్పించాలి.

రోసీ విషయమైనా. ెవిషయమైనా రోట్లో తల పెట్టి దెబ్బలు తాకుతున్నయని అని మొత్తుకుంటున్నట్టుంది. జాను! ఒక్కసారి గుర్తు తెచ్చుకో! నువు ఎట్లుండేదానివి! ఎట్లయిపోయినవు! నీకు నీకడుపులో ఎంత బాగుందో నాకు తెలుసు. ఎంత బాధపడకపోతే అంత ఉత్తరం రాసినవా ఊహించలేనా?

నిన్ను కాలేజీ బ్యూటీ సింబల్ అని మా వూరి ఐశ్వర్యరాయ్ అని ఎందరువెంట పడ్డారో గుర్తు చేసుకో. అవన్ని మీ ఆయనకు ఊరించుకుంట చెప్పు. అప్పుడు మీ ఆయన ముఖం మాడి పోయిన రొట్టె తీర్గ ఎట్లయితదో చూడు! అట్ల చెప్తే విడాకులు చిత్రహింసలే గతి అంటవు! మరి మీ ఆయన చెప్పే పిట్ట కథలు నువ్వెట్ల భరిస్తున్నావు? నీ కన్నా మంచి సంబంధాలు ఎవడు వదిలేసుకోమన్నాడట! నువు కలలోకి వచ్చి చెప్పినవటనా? నాలుగు నెలలు వెంట బడి పదే పదే అడిగించి పెళ్లి చేసుకున్నది నీ కోసమా నీ జీతం కోసమా డైరెక్టుగా అడుగు.

బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
8331966987

గొప్పలకే భారత ఆర్థిక 'వృద్ధి'!?

గొప్పల వెనుక దాగిన సవాళ్లు

2025లో భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలిచినప్పటికీ, ఈ జీడీపీ వృద్ధి సామాన్య ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో విఫలమైంది. ఐఎంఎఫ్ నివేదికలు 4.187 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ వేగవంతమైన అభివృద్ధిని సూచిస్తున్నాయి. అయితే, నిరుద్యోగం, పేదరికం, వ్యవసాయ సంక్షోభం, విద్యా-వైద్య రంగాల్లో లోపాలు, దిగుమతి-ఎగుమతి అసమతుల్యత వంటి సవాళ్లు ఈ గొప్పలు నిజమైన అభివృద్ధిని ప్రతిబింబిస్తాయా అనే ప్రశ్నను లేవనెత్తుతున్నాయి.



భారతదేశం 2025లో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదికలు సూచిస్తున్నాయి. బీజేపీ నాయకులు ఈ సాఫల్యాన్ని ఘనంగా ప్రకటిస్తూ, దేశ ఆర్థిక వృద్ధిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సాధించిన గొప్ప విజయంగా చిత్రీకరిస్తున్నారు. అయితే, ఈ జీడీపీ వృద్ధి వెనుక దాగిన సవాళ్లు అనేకం... నిరుద్యోగం, పేదరికం, మధ్యతరగతి సమస్యలు, వ్యవసాయ రంగ సంక్షోభం, విద్యా–వైద్య రంగాల్లో నాణ్యతా లోపాలు వంటి అంశాలను విశ్లేషిస్తే, ఈ గొప్పలు ఎంతవరకు నిజమైన అభివృద్ధిని ప్రతిబింబిస్తాయనే ప్రశ్న తలెత్తుతుంది.

జీడీపీ వృద్ధి.. నిజమైన చిత్రం:

ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, 2025లో భారతదేశం యొక్క నామమాత్ర జీడీపీ 4.187 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది, ఇది జపాన్‌ను అధిగమించి నాల్గవ స్థానానికి చేర్చింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 8.2 శాతం వృద్ధి రేటును సాధించింది, ఇది ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైన అభివృద్ధి. అయితే, ఈ గణాంకాలు ఆర్థిక వృద్ధిని సూచిస్తున్నప్పటికీ, సామాన్య ప్రజల జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పులను తీసుకురాలేదని ఆర్థిక నిపుణులు విమర్శనాత్మకంగా తగిన ఆధారాలతో పేర్కొన్నారు. ఒకవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బీ.ఐ.) 2025–26కి 6.5 శాతం జీడీపీ వృద్ధి అంచనాను సవరించింది, ఇది గతంలో 6.7 శాతంగా ఉండింది. ఈ సవరణ గ్లోబల్ ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య యుద్ధాలు, దిగుమతులపై ఆధారపడటం వంటి అనేక కారణాల వల్ల జరిగింది.

నిరుద్యోగం- పేదరికం.. ఆర్థిక వృద్ధి యొక్క వైరుధ్యం:

భారతదేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) నివేదిక ప్రకారం, నిరుద్యోగ రేటు 8.4 శాతం గా ఉంది, అయితే ప్రభుత్వ గణాంకాలు దీనిని 3.2 శాతంగా చూపిస్తున్నాయి. యువతలో నిరుద్యోగం మరింత ఎక్కువగా ఉంది, 2024–25లో అర్బన్ యువతలో నిరుద్యోగం16.8 శాతంగా నమోదైంది. "అజీం ప్రేమ్‌జీ" విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం, 23 కోట్ల మంది పేదరిక రేఖ క్రిందకు జారిపోయారని, ఇది 2004–15 మధ్య 27 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడిన సాఫల్యాన్ని రద్దు చేస్తుంది. "గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (2024)" ప్రకారం, 234 మిలియన్ భారతీయులు ఇప్పటికీ తీవ్ర పేదరికంలో ఉన్నారు.

వ్యవసాయ రంగం.. సంక్షోభం తిరస్కరణ:

వ్యవసాయ రంగం, భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భాగం, తీవ్ర సంక్షోభంలో ఉంది. కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పీ.) లేకపోవడం, అధిక పురుగుమందుల వాడకం వల్ల భారతీయ వ్యవసాయ ఉత్పత్తులను అనేక దేశాలు తిరస్కరిస్తున్నాయి. భారత ఆగ్రోకెమికల్స్ ఎగుమతులు గత ఆరేళ్ల లో రెట్టింపు అయినప్పటికీ, అవి గ్లోబల్ మార్కెట్‌లో నాణ్యతా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. రైతులు అధిక రుణభారంతో బాధపడుతున్నారు. అలాగే వ్యవసాయ రంగంలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఉత్పత్తుల నాణ్యత తగ్గుతోంది.

దిగుమతులు-ఎగుమతుల అసమతుల్యత:

భారతదేశం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది, అయితే ఎగుమతులు తక్కువగా ఉంటున్నాయి. 2024 లో విదేశీ మారక నిల్వలు 670.1 బిలియన్ డాలర్లకు చేరినప్పటికీ, దిగుమతులపై ఆధారపడటం వాణిజ్య లోటును పెంచు తోంది. టెలికాం రంగంలో ఎగుమతులు 2024లో 10,500 కోట్ల రూపాయలకు చేరినప్పటికీ, ఇది మొత్తం జీడీపీలో చిన్న భాగమే. ఈ అసమతుల్యత ఆర్థిక వృద్ధి యొక్క స్థిరత్వంపై ప్రశ్నలను లేవనెత్తుతుంది.

**విద్య, వైద్య రంగాలలో నాణ్యతా ల

స్థానిక సంస్థల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయం

- ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సంగారెడ్డి, మే 30 (జనం సాక్షి) : వచ్చే స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకసితులవుతున్న యువత బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో భాజపా బలపడుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బలంగా ఉందని అన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అయ్యప్ప స్వామి ఎమ్మెల్సీ అంజిరెడ్డికి శాలువాతో సత్కరించారు.

మద్యం మత్తులో హత్య చేసిన సంఘటనలో నిందితుడు నరేష్ అరెస్ట్

- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

తూప్రాన్, మే 30 (జనం సాక్షి) : మద్యం మత్తులో కూలీ డబ్బులకై గొడవపడి నలిని కుమార్(55) అనే వ్యక్తిని హత్య చేసిన సంఘటనలో నిందితుడు వద్దవత్ నరేష్ అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. డి.ఎస్.పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. కేరళ రాష్ట్రం కు చెందిన నలిని కుమార్, నవీన్ కుమార్, అంజద్ లేబర్ కాంట్రాక్టర్ ఏసుదాసు ద్వారా లేబర్ పనికై వచ్చారు. సాయంత్రం వరకు పనిచేయడంతో సాయంత్రం అంజద్ వెళ్లిపోయాడు. రాత్రి నలిని కుమార్ ను కూలి డబ్బులకై అడగగా ?100 మాత్రమే ఇస్తాను వెళ్లిపో అని నరేష్ ను తిట్టడంతో మాట పెరిగి నరేష్ కు నలిని కుమార్ తో గొడవపడి తలను నేలకు కొట్టడంతో చనిపోయాడని చెప్పారు. పరారీ అవ్వడానికి నరేష్ కుమార్ గేటు వద్దకు వచ్చి తాళం తీయమని సెక్యూరిటీని అడగగా అతను తాళం తీయకపోవడంతో గోడ పైనుండి పరారయ్యాడు. శుక్రవారం రోజు నరేష్ టోల్గేటు వద్ద పరారోతున్న క్రమంలో పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ ఎస్సై సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

రైతు కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

శామీర్‌పేట్, మే 30 (జనం సాక్షి) : మండల కేంద్రంలో గల నాలుగు గ్రామాల జగన్ గుడా కేశవరం ఉద్దమర్రి లక్ష్మాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ మండల అధ్యక్షులు తప్పేట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి అక్కడ రైతులకు కలిగినటువంటి సమస్యలను పరిష్కరించాలని వారికి కావలసిన సౌకర్యాలను వెంటనే కల్పించాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు నందాల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చారి, జిల్లా కిసాన్ మోర్చాకార్యదర్శి దయాకర్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, మండల నాయకులు దొండ మహేష్, జిల్లా నాయకులు లక్ష్మణ్, గుగులోతు వెంకటేష్ నాయక్, పరమేష్, బాబు, సంజయ్ గౌడ్, వెంకటేష్, నవీన్, మురళి నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

కుత్బుల్లాపూర్, మే 30 (జనం సాక్షి) : వినియోగదారులకు మెరుగైన సేవలందించినప్పుడే సంస్థలు మనుగడ సాధిస్తాయని బిఆర్ఎస్ విప్,స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గాజులరామారం డివిజన్ పరిధి,కైలాష్ హిల్స్ కాలనీలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ "మైరా హెూమ్స్" నూతన కార్యాలయాన్ని, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ. చైర్మన్ అరికెపూడి గాంధీ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కార్యాలయం ద్వారా మైరా హెూమ్స్ సంస్థ తమ హౌసింగ్ ప్రాజెక్ట్స్,ప్లాటింగ్ డీల్స్,ప్రాపర్టీ కన్సల్టెన్సీ సేవలను మరింత సమర్థవంతంగా వినియోగదారులకు అందించాలని వారు కోరుతూ, యాజమాన్యాని కి శుభాభినందనలు తెలిపారు.. అనంతరం బ్రోచర్ వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ రామిరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్,ఇబ్రహీం ఖాన్,చిన్న చౌదరి, బాబీ చౌదరి,నాగభూషణం, తెలంగాణ సాయి,రాములు గౌడ్,కరుణాకర్ రాజు, యాజమాన్య మేనేజింగ్ పార్టనర్స్ ఎందూరి సురేంద్ర, బీస నాగేశ్వర్ రావు,కర్ర సతీష్, పెద్దినేని వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ ఆసుపత్రిలో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు

- జనం సాక్షి కథనానికి స్పందన..!
- జిల్లా వైద్యాధికారి ఆదేశం మేరకు తనిఖీ చేసిన ఉప వైద్యాధికారి

న్యాల్‌కల్, మే 30 (జనం సాక్షి) : "న్యాల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం"..! శీర్షికన శుక్రవారం ప్రచురించిన "జనం సాక్షి" కథనానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి స్పందించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశం మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి, సిహెచ్ఓ రవికుమార్ లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్‌తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించేందుకు గర్భిణీలు, బాలింతల గదులు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, తదితర సమస్యలను నేరుగా పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో ప్రత్యేకంగా విద్యుత్ మీటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనంతో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టే ఆస్కారం ఎంత మాత్రం లేని కారణంగా వైద్య సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను బాలింతలు,గర్భిణీలు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఉప వైద్యాధికారి వివరణ ఇచ్చారు. నూతన శౌచాలయాల ఏర్పాటు కోసం జిల్లా వైద్యాధికారికి నివేదికను పంపనట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం లేని కారణంగా ప్రస్తుతానికి రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన108 వాహనం ద్వారా సేవలు కొనసాగుతున్నాయని, స్థానిక ఆసుపత్రికి ప్రత్యేకంగా 108 వాహనం ఏర్పాటు కోసం జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఆస్పత్రి ఆవరణలో నెలకొన్న అపరిశుభ్రతను స్థానిక ఎంపీడీఓతో చర్చించి వెంటనే పరిశుద్ధాన్ని మెరుగుపరచడం ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం నీటి సమస్య, విద్యుత్ సమస్యను స్థానిక వైద్యాధికారి మెరుగు పరిచారని స్పష్టం చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జహీరాబాద్ కు చెందిన సీఐఈ పరిశ్రమ యాజమాన్యం సహకారంతో రూ:10/15 లక్షల మేర వెచ్చించి పలు సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వైద్యాధికారి ఈ పాటికే పరిశ్రమ యాజమాన్యంతో చర్చించినట్లు, కలెక్టర్ కార్యాలయంలో పరిశీలనలో ఉందని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రోగులు ఎలాంటి అసౌకర్యాల గురికాకుండా స్థానిక వైద్యాధికారి, సిబ్బంది దృష్టి సారించాలని ఆదేశించారు. మండలంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ క్లినిక్ లను తనిఖీ చేయాలని, ప్రాథమిక చికిత్సలకు బదులుగా.. నిబంధనలకు విరుద్ధంగా వైద్య పరీక్షలు, చికిత్సలు కొనసాగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక వైద్యాధికారికి ఆదేశించారు.

డివిజన్ల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 93 లక్షల రూపాయల యూజిడి పనులకు శంకుస్థాపన

పటాన్‌చెరు, మే 30 (జనంసాక్షి) : జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతీనగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, చైతన్య నగర్ కాలనీలలో 93 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న యు జి డి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ల పరిధిలో నూతన అంతర్గత రహదారులు, యుజిడీల నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికపై యువకుడు లైంగిక దాడికి యత్నం

మల్కాజిగిరి, మే 30 (జనంసాక్షి) : ఏడు సంవత్సరాల మైనర్ బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి యత్నించిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 29న పాత మల్కాజిగిరి ప్రాంతంలో నివాసముంటున్న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో అశోక్ (19) వ్యక్తి ఏడు సంవత్సరాల మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడికి యత్నించాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని నిందితుడిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

అంబీర్ చెరువును సుందరీకరిస్తాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్, మే 30 (జనం సాక్షి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువును అభివృద్ధి చేసి సుందరీకరిస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, వివిధ శాఖల అధికారులతో కలిసి అంబీర్ చెరువు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసర ప్రాంతాల నుండి చెరువులోకి ప్రవహించే మురికినీటిని దారి మళ్ళించాలని అధికారులకు సూచించారు. నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. చెరువు నీటి నిలువ సామర్థ్యం, శుభ్రత, ఫుట్ పాత్, వాకింగ్ ట్రాక్, తదితర అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన నిధులు అనుమతుల కోసం తగిన ఏర్పాటు చేయడానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి ఈ నరేంద్ర, ఏ ఈ ఈ లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివారెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

శామీర్‌పేట్, మే 30 (జనం సాక్షి) : మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కృషితో శామీర్ పేట మండలంలోని పొన్నాల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఇద్దరు లబ్ధిదారులకు శుక్రవారం రోజు ముగ్గులు పోసినట్లు శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ,మేడబోయిన రమేష్, బత్తిని నర్సింగ్ రావు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో కార్డెన్‌సెర్చ్

రాజోలి, మే 30 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పట్టణం, ఇంద్రనగర్ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిఎస్పి మొగులయ్య ఆధ్వర్యంలో శాంతినగర్ సీఐ టాటాబాబు, ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, అయిజ ఎస్ఐ శ్రీనివాస రావులతో కలిసి ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఇందులో భాగంగా గల్లీ గల్లీని, ప్రతి ఇంటిని తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, ఆర్‌సీ పత్రాలను కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందన్నారు. వాహనాలపై జరిమానాలు ఉన్నట్లయితే ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. ప్రజల రక్షణార్థమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించొద్దని కోరారు. యువత అతి వేగంగాతో వాహనాలను నడపొద్దంటున్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. అలాగే చదువుపై దృష్టి సారించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో చోటుచేసుకునే సంఘటనలు సమాచారం తెలుసుకోవడంతో పాటు పాత నేరస్తుల సమాచారాన్ని, వారి కదలికలను తెలుసుకోవడానికి పోలీసులు అందుబాటులో ఉంటారని స్థానికులకు భరోసా ఇచ్చారు. గ్రామంలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించిన 100 టోల్ ఫ్రీ నెంబర్ కు తప్పకుండా సమాచారం ఇవ్వాలన్నారు.

నకిలీ విత్తనాలు మందులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

మర్పల్లి, మే 30 (జనంసాక్షి) : నకిలీ విత్తనాలు మందులు విక్రయిస్తే లైసెన్సులను పూర్తిగా రద్దు చేస్తామని ఇంటర్నల్ డివిజన్ స్క్వాడ్, ఏఢీఏ డిఎస్ లక్ష్మి కుమారి అన్నారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాలలో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దుకాణంలో నుండి తీసుకున్న మందులు విత్తనాలకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రహించాలి. రైతులు అడిగిన మందులు, విత్తనాలు మాత్రమే ఇవ్వాలని, ప్రతి రోజు నోటీస్ బోర్డు పై స్టాక్ ను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, మే 30 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
31 మే 2025

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ప్రతినిధి, మే 30 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2 న ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం పోలీస్, రెవెన్యూ,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మునిసిపల్ అధికారులు, పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారుల సమన్వయంతో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి భద్రతా ఏర్పాట్లు చేయాలని ,ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహాల భద్రత దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పోలీస్ బృందాలు అందుబాటులో ఉండాలన్నారు.సీసీ టీవీ నిఘా, స్పెషల్ సెక్యూరిటీ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు.

తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలు, తెలంగాణ గర్వకారణాలపై డిజిటల్ ప్రదర్శనలు , సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు నిర్వహించాలని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు.జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని ఉచిత ఔషధ కూడా అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలు చేయాలని, జిల్లాను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుభ్రపరచాలన్నారు. విద్యుత్ శాఖ, నీటి సరఫరా శాఖలతో సహకరించి వేడుకలు జరిగే ప్రాంతాల్లో నిరంతర సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, గౌరవాన్ని ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమాలన్నీ సజావుగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదుపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మహిళల అక్రమ రవాణాపైన అవగాహన

గద్వాల్ రూరల్, మే 30 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ నందు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మానవ అక్రమ రవాణాపైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి జిసిడివో ఫర్జానా బేగం మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది,ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు,ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముక్యంగా ఉద్యోగం,సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు.ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు.ఈ అక్రమ రవాణాకు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 29 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా.సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ,పోలీస్,విద్యా శాఖ,న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 29200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది.ప్రజ్వల ఎన్జిఓ ఎస్పిఎం చంద్ర మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలి అని ప్రతి గ్రామలలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు.అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ,అవయవాల దోపిడీ లైంగిక దోపిడీ కి అమ్ముతున్నారు.నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు,అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు.ప్రజ్వల ఎన్జీవో కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.ఈ లైంగిక వ్యాపారానికి పేద మధ్య తరగతి మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం,సినిమా అవకాశాలు,డబ్బు ఆశతో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు,అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు.ఈ శిక్షణలో టీచర్లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజ్వల,అసిస్టెంట్ కోఆర్డినేటర్స్, చెన్నకేశులు,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచాలి

వనపర్తి క్రైమ్, మే 30 (జనంసాక్షి) : విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచి శాస్త్రవేత్తలుగా తయారు చేయాలని, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక అతిథిగా హాజరై అధ్యాపకులకు విద్యా బోధనలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాల స్థాయినుండే విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా వారు నూతన ఆవిష్కరణలు చేసేలా, ప్రోత్సహించాలని సూచించారు.శాస్త్రవేత్తల బాల్యం వారి విద్యాభ్యాసం జీవన పోరాటం, నూతన ప్రయోగాల రూపకల్పన వైపుగా దారితీసిన పరిణామాలను పిల్లలకు వివరించాలన్నారు.విజ్ఞాన శాస్త్ర అధ్యయనం కోసం మనం విదేశాలకు వెళ్ళడం కాదు మన దేశానికి విదేశీయులు బారులు తీరే స్థాయికి మనం ఎదగాలని అది కేవలం నేటి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని శ్రీ రావుల గిరిధర్ గారు పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో విద్య వైద్య వైజ్ఞానిక ఖగోళాది మున్నగు శాస్త్రాలలో భారతీయుల సామర్థ్యాన్ని గూర్చి పలు ఉదాహరణలను ఉటంకిస్తూ ఆయన తెలిపారు.ఈ మధ్య

జరిగిన యుద్ధంలో మన శాస్త్రవేత్తలు తయారు చేసిన క్షిపణులను గుర్తు చేశారు.భావి తర సంస్కారవంతమైన స్ఫూర్తి వంతమైన జీవన విధానాన్ని అలవచుకునేలా తయారు చేసే శక్తి సామర్థ్యాలు ఒక్క ఉపాధ్యాయుని పైనే ఉన్నాయని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కోర్స్ డైరెక్టర్ మంజులత,జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎఎంఒ మహానంది ఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి, మంజులత డిఆర్‌పిలు శ్రీనివాసులు, సుదర్శన్ రావు మల్లేష్ కుమార్, సాయి చందర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్

సదాశివపేట, మే 30 (జనం సాక్షి) : రోటరీ క్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ లైక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సౌజన్యంతో సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పట్టణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ సేవలు ఎన్నో కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా రోటరీ క్లబ్ సేవలు అందిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆ బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అన్ని అన్నారు.వైద్యులు దేవుడితో సమానమని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ సదాశివపేట అధ్యక్షుడు ఓదెల ప్రభు గుప్తా, సెక్రటరీ అశోక్ కుమార్ లు మాట్లాడుతూ నేడు నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు లో రొమ్ము , గర్భ క్యాన్సర్, డయాబెటిస్, బిపి, చంద్ర హెల్త్ కు

సంబంధించి మొత్తం 320కి పైగా రోగులకు వైద్యం అందించడం జరిగిందని, 320 మందిలో 52 మంది కి క్యాన్సర్ కోసం స్కానింగ్ చేశామని,110 మందికి కార్డియాలజిస్ట్ ను అందించి, 158 మందికి జనరల్ వైద్యాన్ని అందించి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. మున్ముందు కూడా రోటరీ క్లబ్ సదాశివపేట ఆధ్వర్యంలో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మొయినాబాద్ అధ్యక్షుడు కోదెల రాజశేఖర్, సదాశివపేట రోటరీ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లులకు త్వరితగతిన తరలించేందుకు చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, మే 30 (జనం సాక్షి) : రైతులకు అసౌకర్యం కలగకుండా ధాన్యం మిల్లులకు త్వరితగతిన తరలించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ధాన్యం సేకరణ చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం సేకరించడం జరిగిందని, మిగిలిన 10 శాతం ధాన్యాన్ని వారం రోజులలో సేకరణ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మొత్తం 75 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగ, 18 కేంద్రాలలో ధాన్యం సేకరణ పూర్తయిందని, మిగిలిన అన్ని కేంద్రాల్లోని ధాన్యాన్ని వారం రోజులలోపు మిల్లులకు తరలించి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు లేకుండా వెంటనే తరలించాలన్నారు.గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నందున అవసరానికి అనుగుణంగా తీసుకొని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. సేకరించిన వరి ధాన్యాన్ని వాహనాల ద్వారా వెంటనే మిల్లులకు తరలించే విధంగ చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరం మేరకు లారీలను పంపాలని జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్‌లో డేటా ఎంట్రీ చేసి రైతులకు తక్షణమే నగదు చెల్లింపు జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో,వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్

లక్ష్మీనారాయణ, పౌరసరఫరాల అధికారి స్వామికుమార్,జిల్లా మేనేజర్ విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, ఏడిఏ సంగీత లక్ష్మి,ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

గద్వాల నడిగడ్డ, మే 30 (జనం సాక్షి) : నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ – 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు గద్వాల రూరల్ ఎస్సై కి సూచించారు. శుక్రవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక నుండీ కృష్ణ నదికి వరద వస్తున్నందున నది తీర గ్రామ ప్రజలను నదిలోకి వెళ్లకుండా అప్రమత్తం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూడ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులు మనోధైర్యంతో ఉండాలి

● దివ్యాంగుల ఆర్కెస్ట్రా బృందానికి రూపాయలు 1,16,610 సహాయం
● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ప్రతినిధి, మే 3 (జనం సాక్షి) : వికలాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు.సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల ఆర్కెస్ట్రా బృందానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు 1, 16,610 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ...దివ్యాంగులమని కలత చెందకుండా మనోధర్యం తో ఉండాలని తెలిపారు. దివ్యంగుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, దివ్యాంగులు లక్ష్మి ,నగేష్, భాగ్య, పద్మ ,సరోజ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

● ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, మే 30 (జనం సాక్షి) : నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో పోటీపడాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలో హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ వద్ద శ్రీ ఆద్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.సదాశివపేట వైద్య పరంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ఆకుల శివ, చౌదరి ప్రకాష్, శ్రీనివాస్, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ భరత్ వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పిల్లిగుండ్ల వీరేశం, అక్బర్ హుస్సేన్, నసీర్, సమీ, సాతాని శ్రీశైలం, మొబీన్, నాగుల విజయ్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం మానవాళికి మనుగడ

● ఆదిత్య పరాశ్రీ స్వామి

మాగనూరు, మే 30 (జనం సాక్షి) : మానవాళికి పర్యావరణం తోనే మనుగడ అని బిజ్వార పీఠం ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత సంవత్సరం జూన్ 22 అలంపూర్ నుంచి హైదరా బాదుకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుకుంటూ కృష్ణ స్వామి పాదయాత్ర చేసిన సందర్భా న్ని పురస్కరించు కొని తిరిగి ఈ వానకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో అంబాత్యాక్షేత్ర పీఠాధిపతి డా.శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరా శ్రీ గురువుగారి చేత అంబాత్రేయ క్షేత్ర పీఠంలో మహా బిల్వపత్రి, ఉసిరి, నేరేడు, రావి, మొదలగు మొక్కలను గురుస్వామిచే నాటించడం జరిగింది. అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డా ఆదిత్య పరా శ్రీ మాట్లాడుతూ కృష్ణ సాగర్ పర్యావరణ క్షణ కొరకు 12 సంవత్సరాల నుంచి నిరంత రం మొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టడం చాలా గొప్ప విషయంఅన్నారు. మీరు చేస్తున్న కృషికి భవంతుని అనుగ్రహం తప్పకుండా ఉంటుందనీ భవిష్యత్తులో మీరు మంచి కార్యక్రమాలు చేసే విధంగా మీకు అనుగ్రహం లభిస్తుందని దీవెనలు అందించారు. కార్యక్రమంలో అశ్విని మణిదీప్. రాఘవేంద్ర వనపర్తి పట్టణ తాజా కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, నందిమల్ల శ్యాం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

● సంఘం సభ్యత్వాన్ని వేగవంతం చేయండి
● కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు
● బూరుగడ్డ నాగేష్ కురుమ

సంగారెడ్డి, మే 30 (జనం సాక్షి) : కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురుమ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా గణేష్ గడ్డ లో కురుమ హాస్టల్ భవనానికి భూమి పూజ చేశారు. కార్యక్రమానికి హాజరైనబి బూరుగడ్డ నాగేష్ కురుమ మాట్లాడుతూ... జిల్లాలోని కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కురుమ హాస్టల్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని మండల, గ్రామాలలో సభ్యత్వ నమోదు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం కురుమ సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ముందుగా సంగారెడ్డి జిల్లా కురుమ యువత ప్రధాన కార్యదర్శి బండారి పాండు కురుమకు సభ్యత్వ నమోదు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య కురుమ, కురుమ హాస్టల్ ట్రస్ట్ చైర్మన్ పోచారం రాములు కురుమ, సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆందోల్ కృష్ణ కురుమ,గొర్రె కాపరుల సహకార సంఘం మాజీ డైరెక్టర్లు నవాబు గారి భూమయ్య కురుమ, అంబారి ఈశ్వరయ్య కురుమ, కాల్వగడ్డ మల్లన్న కురుమ, గోకుల్ కృష్ణ కురుమ, పోచారం కిష్టయ్య కురుమ గోరుగంటి రమేష్ కురుమ ఉన్నారు.

జూన్ 3 నుండి భూభారతి గ్రామసభలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి

వరంగల్ ప్రతినిధి, మే 30(జనం సాక్షి): భూభారతి, భూభారతి పథకం పటిష్టంగా అమలు పరచడానికి జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్స్ మంజూరిపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పథకం లో జూన్ 3 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించుటలో నిరంతర కృషి, నిబంధతతో రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించనైనది. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గౌరవశ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిచే ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక శాసనసభ్యులు ఆమోదంతో తక్షణమే పంపిణీ చేయాలని, ఇంకాను పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జూన్ 6 వరకు అందించుటకు సంబంధిత తాసిల్దారులు,ఎంపీడీవోలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తుంది నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక అయిన వారికి జూన్ 2న రెండు మంజూరు పత్రాలు చేయడం జరుగుతుందని దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ గారిని ఆదేశించారు. రేషన్ కార్డ్ మంజూరి లో భాగంగా ప్రజా పాలన కౌంటర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల తాసిల్దార్ల ద్వారా ఎంక్వయిరీ చేసి అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి మరియు సంబంధిత శాఖల అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపి వోలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులిచ్చే పంటలపై దృష్టి సారించాలి

- వ్యవసాయ కళాశాల వరంగల్ ప్రొఫెసర్ విద్యాధర్

చెన్నారావుపేట, మే 30 (జనంసాక్షి) : రైతులు అధిక దిగుబడులు ఇచ్చే పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ కళాశాల వరంగల్ ప్రొఫెసర్ విద్యాధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం అనుబంధ వ్యవసాయ కళాశాల వరంగల్ ప్రొఫెసర్, హెడ్ విద్యాధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనూషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు విత్తనాలను విత్తెముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అలాగే పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. అంతేకాక ప్రతి ఏడాది పంట మార్పిడిని చేసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే రైతులకు పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ దామోదర్ రెడ్డి, చెన్నారావుపేట మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఏఈఓ శశి కుమార్, గ్రామ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి జరిమానా

- పోచమ్మ మైదాన్ నుండి సికేఎం కళాశాల వరకు తనిఖీలు

వరంగల్ ఎంజీఎం, మే 30(జనంసాక్షి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న రెండు దుకాణాలకు జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పరిధి లోని 22వ డివిజన్ పోచం మైదానం జంక్షన్ నుండి సికెఎం కాలేజ్ వరకు గల కమర్షియల్ ఏరియాలలోని దుకాణాలు మరియు వ్యాపార సముదాయాలలో నిషేధిత సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న రెండు దుకాణా లకు రూ.1500 పెనాల్టీ విధించడం జరిగిందని, బల్దియా పరిధి లో నిషేధిత సింగిల్ యూజ్ వినియోగం విక్రయానికి అనుమతి లేదని వ్యాపారస్తులు, దుకాణదారులు గాని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగించ రాదని పర్యావరణానికి విఘాతం కలిగించే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడ కాన్ని పూర్తిగా నిర్మూలించాలని,దుకాణదారులు, వ్యాపార సముదాయాల యజమానులు తమ వద్దకు వచ్చే ప్రజలకు క్లాత్ బ్యాగ్స్ తెచ్చుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ పి భాస్కర్, ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

విద్య విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

- ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్పూర్, మే 30 (జనంసాక్షి) : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తరగతులు ప్రారంభించుకోబోతున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం స్టేషన్ ఘన పూర్ పట్టణకేంద్రంలోని శివునిపల్లి ప్రభుత్వజూని యర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతోకలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కళాశాలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అన్నారు. మార్చి నెలలో 8 కొట్ల 4 లక్షల 59 వేల రూపాయలతో నూతన డిగ్రీ కళా శాల మంజూరురావడం జరిగిందన్నారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలి యజేశారు. డిగ్రీ కళాశాలకుఅవసరమైన18మంది అధ్యాపకులు, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పా టుకు మంజూరు రావడం జరిగిందన్నారు. బిఏ, బీకాం కంప్యూటర్, బీఎస్సీ కంప్యూటర్, ఎంపీసీ, బజెడ్ సి లైఫ్ సైన్స్, కంప్యూటర్ కోర్సులు అందు బాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 240 సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. నియోజక వర్గంలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశా లలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూత న డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. అధ్యాపకులు అంకితభా వంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మెరుగు పడుతుందని, ప్రభుత్వ విద్యాలయాలు దయనీ య స్థితికి చేరకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌక ర్యాలతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాల ని అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీకళాశాలభవనం విద్యార్థులకు అందు బాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించిన త్వరలోనే టెండర్స్ పిల వడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. కమిట్మెంట్ తో పని చేసే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయా ల్లో హాజరు శాతం పెరుగుతుందన్నారు. ఈ కార్య క్ర మంలో జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, సంబం ధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

పుష్కర ఘాట్‌లో సీసీ కెమెరాలు పగలగొట్టి దొంగతనం

కాళేశ్వరం, మే 30 (జనంసాక్షి) : కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు సందర్భంగా ఏర్పాటుచేసిన టెంట్ సిటీలో దొంగలు పడ్డారు. 8 అవుట్డోర్ ఏసీలు చోరీకి గురైనట్లు టెంట్ సిటీ నిర్వాహకుడు బండారి జీవన్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటి విలువ ఒక్కొక్కటి 20,000 చొప్పున లక్ష అరవై వేల రూపాయలు ఉంటుందని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వాటితోపాటు పరుపులు, కుర్చీలు, టేబుల్స్ ఇంకా పలు వస్తువులు దొంగిలించినట్లు సమాచారం. సీసీ కెమెరాలు రికార్డు కాకుండా వాటిని పగలగొట్టినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా పలువురు అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు త్వరలోనే దొంగతనం చేసిన వారిని గుర్తించి ఆ వస్తువులను రికవరీ చేస్తామని తెలిపారు.

గుండెపోటుతో క్రీడాకారుడు మృతి

చిట్యాల మే (30) (జనంసాక్షి) : మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజు(రాజేందర్) అనే యువ క్రికెట్ క్రీడాకారుడు శుక్ర వారం అకస్మాత్తుగా గుండెపో టు తో మృతి చెందాడు. రాజు క్రికెట్ క్రీడలో రాణిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిం చేవాడు. వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో శుక్రవారం అకస్మాత్తుగా చాతిలో నొప్పి వస్తుందని కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి రాజు ఆసు పత్రిలో మృతి చెందాడు. మృ తుడికి భార్య, కూతురు, కు మారుడు ఉన్నారు. గుండె పోటుతో మృతి చెందిన రాజు కు పలువురు క్రికెట్ క్రీడాకారులు గ్రామస్తులు సంతాపం తెలిపారు.

రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు ప్రతినిధి, మే 30(జనంసాక్షి) : పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులకు పంట రుణాలు సమయానికి, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలు వ్యవసాయం, తదితర రంగాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటాయి. అలాంటి వారికి రుణాలు ఎంతగానో అవసరం.. బ్యాంకుల ద్వారా మంజూరు కాకుంటే అధిక వడ్డీకి బయట అప్పుచేసి పెట్టుబడి పెడితే కష్టార్జితం మొత్తం అప్పులకు కట్టే వడ్డీకే సరిపోతుందని, రాజీవ్ యు వ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయ డానికి బ్యాంక్ శాఖలు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు తెరవాలని, డెబిట్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంపత్ రావు అదనపు జెసి, ఎల్ బి గోమతి రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి, చంద్రశేఖర్ ఏజీఎం నాబార్డ్, సుబ్బారావు ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వరంగల్ రూరల్, ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, బ్యాంకర్స్, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, మే30 (జనంసాక్షి) : జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు,నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్‌గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ..

- ప్రయాణీకులకు తీవ్ర గాయాలు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం శివారు మంజూర్ నగర్ మూలమలుపు వద్ద శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్సును బొగ్గు లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో పలువురు ప్రయాణీకులకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు పరకాల నుండి భూపాలపల్లికి వయా గణపురం మీదుగా వస్తుండగా మార్గమధ్యంలో 8 ఇంక్లైన్ రోడ్డు క్రాస్ వద్ద కాటారం నుండి చెల్పూర్ వైపుకు వెళ్తున్న లారీ స్పీడ్ గా వచ్చి ఢీకొట్టింది. లారీ డ్రైవర్ అజాగ్రత్త కారణంగా అతివేగంగా వచ్చి మలుపు తీసుకుంటున్న బస్సుకు గుద్దడంతో బస్సులోని ప్రయాణికులు గాయాలబారిన పడ్డారు. అందులో ధర్మరావుపేటకు చెందిన పాలకుర్తి సాంబయ్య, లక్ష్మిలతో పాటు మరొకరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడిన వారిని స్థానిక వంద పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని డిపోమేనేజర్ ఇందు, పోలీసులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో విక్రమ్‌రావును గెలిపించండి

- ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, వెడ్మ బొజ్జు

బెల్లంపల్లి, మే 30, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం దేవాపూర్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విక్రమ్ రావును గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కోరారు. శు క్రవారం వారు బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జూన్ నెలలో జరిగే దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాసిపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావును ఆదివాసీ కార్మిక సంఘం తరపున బరిలో ఉంటున్నారని ఆయనకే కార్మికులు పట్టం కట్టాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావును బలపరరుస్తున్నామని, ఈఎన్నికల్లో విక్రమ్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. విక్రమ్ రావును గెలిపిస్తే ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్మికులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ బలపరుస్తున్న విక్రమ్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. విక్రమ్ రావు ఆదివాసి యూనియన్ నుండి నిలబడుతున్నాడని వివరించారు. ఆరోజుల్లో లక్ష మంది ఉద్యోగాలు కాపాడింది మా నాన్నగారైన స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి (కాకా) వెంకటస్వామి అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత హింస లేకుండా పాలన చేస్తున్నామన్నారు. కార్మికుల కోసం కొట్లాడిన ఫ్యామిలీ మాదని అన్నారు. నేను చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూ దందా, ఇసుక దందా, సెటిల్మెంట్ మాఫియాను దూరం పెట్టానని అన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెల్మ బొజ్జు మాట్లాడుతూ దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఎన్నికల కోసం బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇస్తున్నానని అన్నారు. దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆవరణంలో ఆదివాసులు ఎక్కువ ఉంటారని ఆదివాసీల హక్కులను గౌరవించి, ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ రావుకు మద్దతివ్వాలని ఆదివాసి నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివాసి నాయకులు అందరూ ఐక్యతతో ఉండి విక్రమ్ రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి.

ములుగు ప్రతినిధి, మే 30(జనంసాక్షి) : 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబం ధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శు క్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతిం చకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
31 మే 2025

డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్‌కు రాష్ట్రపతి భవన్ నుంచి ఫోన్

- మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రత్యేక కథనం

మాచన రఘునందన్ ఈ..పేరు ఉన్న వ్యక్తి ఓ సాదా సీదా ఉద్యోగి. పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్. జనహితం కోసం, సామాజిక బాధ్యత గా..రఘునందన్ చేస్తున్న సమాజ సేవ ను రాష్ట్రపతి భవన్ గుర్తించింది. తన 22 ఏళ్ళ పొగాకు నియంత్రణ కృషి వివరిస్తూ..రాష్ట్రపతి భవన్‌కు రఘునందన్ లేఖ రాశారు.దీంతో..తాము సూచించిన రోజు రాష్ట్రపతి భవన్‌కు రావాలని పేర్కొంటు..న్యూ ఢిల్లీ రాష్ట్ర పతి భవన్ అధికార వర్గాలు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆ ఒక్క ఫోన్ కాల్ తనకు పద్మ శ్రీ తో సమానం అని సంతృప్తి వ్యక్తం చేశారు "మాచన". వివరాల్లోకి..వెళ్తే.. వృత్తిలోనే ప్రవృత్తిని వెతుక్కొని.. సమాజ హితం కోసం తపిస్తున్న అధికారి గా రఘునందన్ పేరు తెచ్చుకున్నారు. 22 ఏళ్లుగా పొగాకు నియంత్రణపై పోరాటం చేస్తున్న.. రఘునందన్ కు.. ఇటీవలే రాష్ట్రపతి భవన్ అధికార వర్గాలు ఫోన్ చేశారు. మీ పొగాకు నియంత్రణ కృషి అభినందనీయం అని కొనియాడారు. తాజాగా ఇటీవల రాష్ట్ర పతి భవన్ అధికార వర్గాలు మళ్లీ ఫోన్ చేశారు. తాము సూచించిన రోజు రాష్ట్ర పతి భవన్ కు రావాలని ఆహ్వానం పంపారు. ఏ రోజు రావాలి అనేది తెలియజేస్తాం అని రఘునందన్‌కు చెప్పారు. పొగాకు నియంత్రణ కృషి తో.. శభాష్ "మాచన" అనేలా అసాధారణ కృషి చేసిన.. ఓ సామాన్యుడు రఘునందన్..

మర్రిగూడ, మే 30 (జనం సాక్షి)

వృత్తిలోనే ప్రవృత్తిని వెతుక్కున్నారు మాచన రఘునందన్. సగటు మనిషిపై వ్యసన పరుడిగా..ముద్ర వేస్తున్న పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా..22 ఏళ్లుగా పోరాటం సలుపు తున్నారు. పొగాకు ఉత్పత్తుల బారిన పడుతూ ప్రాణాంతకమైన వ్యాధులను కొని తెచ్చుకోవద్దని చెప్తూ సమాజ శ్రేయస్సుకు పాటు పడుతున్నారు. పొగాకు ఉత్పత్తుల కు వ్యతిరేకంగా తనదైన రీతిలో పోరాటం చేస్తున్నారు. పొగాకు వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అందరిలో అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు.. వ్యసనపరుల బతుకుల్లో పొగ బెడు తున్న తీరును సామాజిక మాధ్యమాల ద్వారా వివరిస్తున్నారు.

పొగాకు ఉత్పత్తులపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన రఘునందన్ సేవలు అభినందనీయం.

సామాజిక స్పృహతో ...

రఘునందన్ మాచన..మేడ్చల్ జిల్లా కేశవరం వాస్తవ్యుడు. ఆయన తండ్రి అభిమన్యు ఆంగ్లభాషా పండితుడు. ఆయన రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి పురస్కారాన్నందుకున్నారు. అలా భావి పౌరులను తీర్చిదిద్దే క్రమంలో తనదైన సేవలు అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు గడించారు అభిమన్యు.

కానీ రఘునందన్ మాచన అలా కాదు. ఉద్యోగాన్ని తన విధిగానో, ఓ అధికారిగా తాను నిర్వర్తించాల్సిన బాధ్యతగానో మాత్రమే భావించలేదాయన. అందులో మానవత దృక్పథాన్ని వెతుక్కున్నారు. సమాజాన్ని మా ర్చాలన్న తపన ఆయనలో కనిపిస్తుంది. అలా కమిట్‌మెంట్‌తో సామాజిక స్పృహతో

పనిచేస్తుంటారు రఘునందన్.

సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తూ పొగాకు నియంత్రణపై రఘునందన్ సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోస్టులు అంతర్జాతీయంగా అన్ని సమాజాలను చేరుతూ ఆలోచింపజేస్తున్నాయి. ఎక్స్ ద్వారా ఆయన పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారం, జర్మనీ దేశస్తులను ఆకట్టుకోగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా రఘునందన్‌ను ఆహ్వానించింది.

దేశం తరపున పాల్గొనడం ఆనందాన్నిచ్చింది..మాచన రఘునందన్

పంజాబ్ ఛండీగడ్‌లో జరిగిన పొగాకు నియంత్రణ అంతర్జాతీయ సదస్సులో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ గౌరవ ప్రతినిధిగా నేను పా ల్గొనడం ఆనందాన్నిచ్చింది. పొగాకు ఉత్పత్తుల వల్ల ఆరోగ్యానికీ, ఐశ్వర్యానికీ ముప్పు వాటిల్లక ముందే.. టుబాకోకు గుడ్ బై చెప్పాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని ఆశిస్తున్న వారిలో నేనొకణ్ని. నేను సుమారుగా రెండు దశాబ్దాలుగా పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నా. ఆ ఫలాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ సంస్థ 'టుబాకో కంట్రోల్ స్టాల్ వర్ట్'గా నా సేవలను గుర్తించిం ది. అమెరికాకు చెందిన హెల్త్ మ్యాగజీన్ పల్మనరీ మెడిసిన్ కూడా నా సక్సెస్‌ను గుర్తిస్తూ వాన్.. వెల్డన్ అని కొనియాడింది. ఇటీవల పలువురు నన్ను అభినందించడం ఆనందాన్నిచ్చింది. ఈ అభినందనలన్నీ నా బాధ్యతను మరింత పెంచాయి.

మనసులను కలుపుతూ భవిష్యత్తును నిర్మించాలి

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కజకిస్తాన్ రాజధాని ఆస్తానాలో నిర్వహించిన ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్ లో పాల్గొన్నారు. కజకిస్తాన్ రిపబ్లిక్ ఉప ప్రధాన మంత్రి సెరిక్ జుమాంగారిన్ ఆహ్వానం మేరకు ఈ ఫోరమ్‌నకు హాజరయ్యారు. ఈ ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్ 2025ను కజకిస్తాన్ అధ్యక్షుడు కాసిం జొమార్ట్ టొకాయేవ్ ప్రారంభించారు. 'మనసులను కలుపుతూ – భవిష్యత్తును నిర్మించాలి' అనే అంశంపై ఈ సమావేశం జరిగింది. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఇది ఒక వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి 50 దేశాల నుంచి ఐదు వేలకు పైగా ప్రతినిధులు, 80 పైగా రాష్ట్రాధినేతలు, మంత్రులు, సీఈఓలు హాజరయ్యారు. గ్లోబల్ సెక్యూరిటీ, సుస్థిర అభివృద్ధి, ఆర్థిక పరివర్తన, వాతావరణ మార్పులు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఈ ఫోరమ్ ప్రపంచాన్ని న్యాయ సమ్మతం, సమానత్వం, భద్రతతో కూడిన అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. భవిష్యత్తు దిశగా ఆలోచనలు రేకెత్తించే వేదికగా ఈ ఫోరమ్ నిలిచిందన్నారు. అసాధారణ అతిథి సత్కారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారత, కజకస్తాన్ సంబంధాలను అన్ని రంగాల్లో మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

రాజేంద్రనగర్, మే 30 (జనం సాక్షి) : మణికొండ మండల పరిషత్ పాఠశాలలో పీఎంశ్రీ నిధులతో సీసీ కెమెరాలు మంజూరు కావడంతో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. .నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశథ్ నాయక్ ఉపాధ్యాయులు నాయకులు సీసీ కెమెరాలను ప్రారంభించారు.

మృతురాలి కుటుంబసభ్యులకు బీవీజీ ఫౌండేషన్ చేయూత

తాండూరు, మే 30 (జనంసాక్షి) : మృతురాలి కుటుంబ సభ్యులకు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ చేయుతనందించారు.శుక్రవారం తాండూరు మండలం కర్ణాకోట్ గ్రామంలిని ఎస్సీ కాలనికి చెందిన మ్యాతరి ఎల్లప్ప అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న బీబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలకు గ్రామ పెద్దల ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జోగు దస్తప్ప, శివకుమార్, మొగులప్ప, పుల్లప్ప,మ్యాతరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో, మే 30 (జనం సాక్షి) : పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఆర్ ఎస్సై యశ్వంత్ రావును శు క్రవారం జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యశ్వంత్ రావు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో యస్వంత్ రావు పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి, ఈరోజు ఆర్ఎసైగా పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు

పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఆర్ ఎస్సై యస్వంత్ రావు చివరగా జిల్లా ఎస్పీ, సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏ ఆర్ డీఎస్పీ. రంగా నాయక్, యస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శైలేందర్, ఏ. ఓ. మణి , వాళ్య నాయక్, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితునికి అందజేసిన సీఐ వెంకట్

మర్పల్లి, మే 30 (జనంసాక్షి) : ఎవరైనా పోగొట్టుకున్న సెల్ ఫోన్, చోరీకి గురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని మోమిన్ పేట సీఐ వెంకట్ సూచించారు.. మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామానికి చెందిన నాగులపల్లి రాజు గత రెండు నెలల క్రితం సెల్ ఫోను పోగొట్టుకున్నాడు. సెల్ ఫోన్ పోయిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి ఫోను రికవరీ చేసి శుక్రవారం బాధితునికి అందజేశారు.

యువత క్రాంతిని ఆదర్శంగా తీసుకోవాలి

తాండూరు, మే 30 (జనంసాక్షి) : నేటి యువత క్రాంతిని ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు పేర్కొన్నారు.పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కే. గోపాల్ ఉపాధ్యాయురాలు బాలమని దంపతుల కుమారుడు కురువ క్రాంతి, ప్రస్తుత ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగాల పరీక్షలలో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటుకుని రెండింటిలో ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా గోపాల్ నివాసానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్

కుమార్ దంపతులు. వెళ్లి ఆయన కుమారుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్స్ కొట్రిక విజయలక్ష్మి , సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ వరాల శ్రీనివాస్ రెడ్డి,భీమాసింగ్, పాండు పూజారి,గుళి పరమేశ్వర్, ఫరీద్ అడ్వకేట్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

పాపన్నపేట, మే 30 (జనంసాక్షి) : మెదక్ జిల్లాలో కారు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు.పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన విష్ణుప్రసాద్ (28) ఉపాధి నిమిత్తం స్థానికంగా ఉంటూ విద్యుత్ సంబంధిత పనూలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.గురువారం రాత్రి సమయంలో సరుకులు తెచ్చుకోవడానికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా మెదక్ వైపు నుండి వస్తున్న ఓ కారు వేరే వాహనాన్ని దాటవేసే క్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం సమీపన అతడిని ఢీ కొట్టింది.ఘటన స్థలంలో తీవ్రమైన రక్త గాయాలతో పడి ఉన్నాడు.స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.శుక్రవారం అక్కడి నుండి మెరుగైన వైద్య చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

కళ ఒక ఔషధం

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం.ఎ.టి), హిమాయత్ నగర్, హైదరాబాద్, స్వాస్థ్యకళా నికేతన్ (ఆంత్రోపోసోఫిక్ మెడిసిన్ స్వాస్థ్యనికేతన్ ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ యూనిట్) బెంగళూరు సౌజన్యంతో ' కళ ఒక ఔషధం' చికిత్సా విధానంపై న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు స్మారక ప్రసంగం పురస్కరించుకొని ఒక్క రోజు వర్క్ షాప్‌ని స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఆర్ట్ మరియు కాంప్లిమెంటరీ ఇంటిగ్రేటెడ్ థెరపిస్ట్ డా.వాహిదా మూర్తి, శిల్పిక తురాకియా హైదరాబాద్ తో కలిసి ఆర్ట్‌తో చికిత్స పై వర్క్ షాపుని నిర్వహించారు. కళ ఒక ఔషధం ఎందుకు..? కళ చికిత్సలో అంతర్భాగం, కళ శారీరక, మానసిక రోగనిరోధక శక్తిని ఎలా పెంచుతుంది..? కళలో లోతైన వైద్య శక్తులు దాగి ఉన్నాయని ఎన్నో ఆసక్తికరమైన అంశాలను వివరించారు. అసోసియేషన్ అధ్యక్షులు డా. కె.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ, రామకృష్ణ ఫార్మాస్యూటికల్ అధినేత, గొప్ప హోమియోపతి అభిమాని, దివంగత న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు పేర నిర్వహించే స్మారక ఉపన్యాసం లో ' ఆర్ట్ ఈజ్ మెడిసిన్ ' అనే అంశం పై వైవిధ్యమైన వర్క్ షాప్ ని నిర్వహించడం విశేషమని తెలిపారు. ఎన్.వి. శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ లో హోమియోపతి వైద్యాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేసిన మార్గదర్శకుల్లో ప్రముఖుడని ప్రశంసించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా నిరంతరం తాము నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సహకరిస్తున్నవారందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో జె ఎస్. పి. ఎస్,ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల మరియు హంస హోమియోపతి కళాశాలల పోస్ట్ గ్రాడ్యుయేట్లు , ఫ్యాకల్టీ ప్రొఫెసర్ డా. ఎ.వి.రాజేశ్వర్ రావు , ప్రొఫెసర్ డా.లగ్నజిత రావి పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ప్రత్యేక అతిథి హోమియో అదనపు సంచాలకులు , జి ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ఎన్.లింగరాజు హాజరయ్యి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ శ్రీమతి సుధ ఎన్ శ్రీనివాస్ రావు, అసోసియేషన్ టెక్నికల్ అడ్వైసర్ డా.సి.వి.స్వామి, ఐ.సి.ఆర్.హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా.వేణు గోపాల్ గౌరి , ఉపాధ్యక్షురాలు డా.రాజేశ్రీ పై.షా, ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గౌతమ్ రాళ్ళబండి , సహాయ కార్యదర్శి ,డా. ఆర్.శృతి , మెంబర్ డా.పి.శ్రీనివాస్ , క్రేనియో సాక్రల్ థెరపిస్ట్ శ్రీ కేతన్ , సీనియర్ హోమియో ప్రాక్టీషనర్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నకిలీ ఇంజన్ ఆయిల్ సీజ్ చేసిన పోలీసులు

- కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు
- ఆయిల్ కంపెనీలో పని చేసిన అనుభవంతో సొంతంగా నకిలీ వ్యాపారం...
- ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) : జిల్లా పోలీసు కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నకిలీ ఇంజన్ ఆయిల్ ను సీజ్ చేసిన కేసు వివరాలు జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు.ఏపీలోని విజయవాడ చెందిన కాకాని నాగవెంకటేశ్వరరావు డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివి 1998 నుండి విజయవాడలోని లూబ్రికెంట్స్ ఇంజన్ ఆయిల్ కంపెనీలో ఇంజన్ ఆయిల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగం చేశాడని తెలిపారు.ఇంజన్ ఆయిల్ తయారీలో అనుభవం రావడంతో సులభంగా డబ్బులు సంపాదించాలని అనుకున్నారని, ఆ సమయంలో అతను డూప్లికేట్ ఇంజన్ ఆయిల్ తీసుకొచ్చి లేదా తయారుచేసి మంచిగా కంపెనీ స్టిక్కర్లు వేసి అమ్మాలని ఆలోచన వచ్చిందన్నారు.షాప్ లో వాళ్లకి అమ్మితే వాళ్లు గుర్తుపడతారని , బైకు మెకానిక్ లకు తక్కువ దరకు సరఫరా చేయాలని

ఆలోచనతో కలకత్తా నుండి ప్రముఖ కంపెనీల స్టిక్కర్లు, లేబుల్స్, ప్లాస్టిక్ టిన్స్ తెప్పించి విజయవాడలో దొరికే మడ్డి ఆయిల్ ఫిల్టర్ చేసే వారి వద్ద నుండి నకిలీ ఇంజన్ ఆయిల్ తక్కువ ధరకు పెద్ద పెద్ద డ్రమ్ములు కొనుగోలు చేశారన్నారు. విజయవాడలో తన ఇంటి వద్దనే లీటర్ ప్లాస్టిక్ బాటిల్స్ లో నకిలీ ఇంజన్ ఆయిల్ నింపి టిన్ క్యాప్స్ సీల్ చేసి వివిధ కంపెనీల గల స్టిక్కర్లు అతికించి షాప్స్ వాళ్ళకి అమ్మితే వారికి అనుమానం వస్తుందని, బైక్ మెకానిక్ లకు గుర్తుపట్టని విధంగా లీటర్ 200 రూపాయల చొప్పున అమ్ముతూ బైక్ మెకానిక్ వాళ్ళని మోసం చేస్తున్నాడని అన్నారు.ఆ విధంగా 2009 వరకు ఇట్టి వ్యాపారం చేశారన్నారు. 2007లో విజయవాడలో తన ఇంటిలో నకిలీ ఇంజన్ ఆయిల్ బాటిల్స్ లో నింపుతుండగా విజయవాడ వన్ టౌన్ పోలీస్ వారు పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రెండు రోజులు విజయవాడ జైల్లో ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత అగ్రిగోల్డ్ సంస్థ లోమార్కెటింగ్ ఉద్యోగం 2017 వరకు చేశారన్నారు. తర్వాత అగ్రిగోల్డ్ సంస్థ కంపెనీ మూసి వేయడంతో మరలా అతనికి దురాలోచన వచ్చిందన్నారు. నకిలీ ఇంజన్ ఆయిల్ మరలా తయారుచేసి డబ్బులు సంపాదించాలని, కలకత్తా నుండి వివిధ కంపెనీల స్టిక్కర్లు, లేబుల్స్, ప్లాస్టిక్ టిన్స్ తెప్పించి అనుకున్న విధముగా గత కొన్ని నెలల నుండి నకిలీ ఇంజిన్ ఆయిల్ ను డ్రమ్ లలో తక్కువ రేటుకి లీటర్ కు రూ.80 చొప్పున విజయవాడ నుండి తీసుకొని వచ్చి ఇట్టి డ్రమ్ లో వున్నటువంటి నకిలీ ఆయిల్ లీటర్ బాటిల్స్ లో నింపి కారులో వేసుకొని ఎక్కువ రేటుకు లీటర్ కు రూ.200 చొప్పున నేరేడుచర్ల, మిర్యాలగూడ బైక్ మెకానిక్ వాళ్ళకి అమ్ముతున్నట్లు తెలిపారు.ఆరు కంపెనీలకు చెందిన నకిలీ ఇంజన్ ఆయిల్ బాక్స్ లను ప్యాక్ చేసుకొని కొత్త టయోటా రోమియో కారు లో వేసుకొని వెళ్తుండగా శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో రామాపురం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి జిల్లా సిసిఎస్ పోలీసులు,కోదాడ రూరల్ పోలీసులు సంయుక్తంగా సిసిఎస్ సీఐ శివ, సిబ్బంది, కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సిబ్బంది వెళ్ళి 14 లక్షల విలువ గల టొయోటా కారు, 2 లక్షల నకిలీ ఇంజన్ ఆయిల్ సీజ్ చేసినట్టు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సీసీఎస్ సిఐ శివ, సిబ్బంది, కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సిబ్బందిని అభినందించారు.

బాలీవుడ్ నటుడు సహా 58 మందిపై సెబీ బ్యాన్

జనంసాక్షి: షేర్ల కొనుగోలు విషయంలో ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించిన బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ సహా మరికొంత మందిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. సాధనా బ్రాడ్‌కాస్ట్ షేర్లను కొనుగోలు చేయాలని ఇన్వెస్టర్లకు సిఫారసు చేస్తూ యూట్యూబ్ ఛానళ్లలో తప్పుదోవ పట్టించే వీడియోలకు సంబంధించిన కేసులో అర్షద్ వార్సీ, అతని భార్య మరియా గోరెట్టితో పాటు మరో 57 మంది వ్యక్తులు, సంస్థలను ఏడాది నుంచి ఐదేళ్ల వరకు సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి సెబీ నిషేధించింది. అర్షద్ వార్సీ, ఆయన భార్య మారియాకు చెరో రూ.5 లక్షల చొప్పున జరిమానా విధించిన సెబీ సాధన బ్రాడ్ కాస్ట్ (ప్రస్తుతం క్రిస్టల్ బిజినెస్ సిస్టమ్ లిమిటెడ్) ప్రమోటర్లతో సహా మరో 57 మంది వ్యక్తులు, సంస్థలపై సెబీ రూ.5 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు జరిమానా విధించింది. అంతేకాకుండా, రూ.58.01 కోట్ల అక్రమ లాభాలను దర్యాప్తు ముగిసినప్పటి నుంచి వాస్తవ చెల్లింపు తేదీ వరకు 12 శాతం వార్షిక వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని సెబీ ఈ సంస్థలను ఆదేశించింది. ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించడం ద్వారా అర్షద్ వార్సీ రూ.41.70 లక్షలు, ఆయన భార్య మారియా రూ.50.35 లక్షల లాభాన్ని ఆర్జించినట్లు సెబీ పేర్కొంది. ఈ మొత్తం ఆపరేషన్ వెనుక సూత్రధారులు గౌరవ్ గుప్తా, రాకేశ్ కుమార్ గుప్తా, మనీష్ మిశ్రా అని సెబీ తుది ఉత్తర్వుల్లో గుర్తించింది. సాధన బ్రాడ్‌కాస్ట్ లిమిటెడ్ ఆర్టీఏ డైరెక్టర్‌గా ఉన్న సుభాష్ అగర్వాల్ మనీష్ మిశ్రా, ప్రమోటర్ల మధ్య జీవోగా వ్యవహరించారని సెబీ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈపీఎఫ్‌వో ఈక ఈజీగా..

ఉద్యోగాలు మారినప్పుడు తొలగనున్న తిరస్కరణ ఇబ్బందులు

జనంసాక్షి: ఉద్యోగాలు మారినప్పుడు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) బదిలీ ప్రక్రియలో తలెత్తుతున్న ఇబ్బందులను ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తొలగించింది. వివిధ సంస్థల్లో పనిచేసిన సందర్భంలో సర్వీస్ వ్యవధులు సరిపోలని కారణంగా పీఎఫ్ బదిలీ క్లెయిమ్‌లు తిరస్కరణకు గురవుతున్నాయి. దీనిపై నెలకొన్న గందరగోళాన్ని తొలగించేందుకు కొత్త వివరణ ఇచ్చింది. ఇలాంటి సాంకేతికతల కారణంగా ఆలస్యాన్ని ఎదుర్కొన్న వేతన జీవులకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఇటీవలి కొన్ని నెలలుగా అనేక ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాలు (ఆర్పీఎఫ్ఓలు) పీఎఫ్ బదిలీ అభ్యర్థనలను తిరస్కరించడమో లేదా తిరిగి పంపడమో చేస్తున్నాయి. ఒక ఉద్యోగాన్ని అధికారికంగా విడిచిపెట్టడానికి ముందే కొత్త ఉద్యోగంలో చేరినవారి విషయంలో ఇది ఎక్కువగా జరుగుతోంది. రెండు సంస్థలలో ఏక కాలంలో పనిచేసినట్లు ఉండటంతో ప్రాసెసింగ్ ఆలస్యం అవుతోంది.

ఈపీఎఫ్‌వో తాజా ఆదేశాలు

పీఎఫ్ బదిలీ క్లెయిమ్‌ను పూర్తిగా తిరస్కరించడానికి సర్వీసు వ్యవధిని కారణాలుగా పరిగణించరాదని స్పష్టం చేస్తూ న్యూఢిల్లీలోని ఈపీఎఫ్ఓ ప్రధాన కార్యాలయం మే 20న ఒక సర్క్యులర్ జారీ చేసింది. పెన్షన్ డివిజన్ గతంలో జారీ చేసిన సర్క్యులర్‌ను కూడా ఇందులో ప్రస్తావించింది. ఎక్కువ ఖాతా నంబర్‌లున్న సందర్భాల్లో ఈపీఎస్ ప్రయోజనాలను ఎలా నిర్వహించాలో ఆ సర్క్యులర్‌లో మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగి రికార్డులో సర్వీస్ ఓవర్ ల్యాప్ ఉన్నప్పటికీ పీఎఫ్ బదిలీ క్లెయిమ్లను ప్రాసెస్ చేయాలని అన్ని బదిలీ కార్యాలయాలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

విద్యార్థి వీసా స్లాట్ల నిలుపుదల తాత్కాలికమే

తీసుకోవడంపై ట్రంప్ యంత్రాంగం దృష్టి సారించిందని, వీసా ప్రక్రియ కూడా అందులో ప్రధాన భాగమని అన్నారు. వీసా అనేది జన్మహక్కు కాదని, ఇదో ప్రత్యేక అవకాశం అని మరో ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించాలని భావిస్తున్న అమెరికా.. అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. దీంతో భారతీయులు సహా విదేశీ విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. మళ్లీ ఈ స్లాట్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయనే విషయమై సందిగ్ధత నెలకొన్న వేళ అమెరికా విదేశాంగశాఖ ఈ విధంగా స్పందించింది.

జిల్..జిల్..జియో

• ఏపీ, తెలంగాణలో హవా

జనంసాక్షి: రిలయన్స్ జియో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లో తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. ఏప్రిల్ 2025కిగాను ట్రాయ్ విడుదల చేసిన నివేదికలో జియో వైర్‌లెస్ మొబిలిటీ, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యూఏ) విభాగాల్లో సబ్‌స్క్రైబర్ల వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపింది. అత్యంత పోటీ ఉన్న వైర్‌లెస్(మొబైల్) విభాగంలో అత్యధిక నెట్ సబ్‌స్క్రైబర్లను జోడించి టాప్‌లో నిలిచింది. మొత్తంగా ఏప్రిల్‌లో జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మార్చిలో 3,17,76,074 ఉన్న వినియోగదారులను 3,18,71,384కు పెంచుకుంది. ఎయిర్‌టెల్ 42,600 సబ్‌స్క్రైబర్లను పెంచుకుంది. బీఎస్ఎన్ఎల్ 1,715 సబ్‌స్క్రైబర్ల సాధారణ వృద్ధిని చూపింది. కాగా వోడాఫోన్ ఐడియా 9,058 మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. రిలయన్స్ జియో వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్, జియో ఫైబర్, ఏపీ టెలికాం సర్కిల్‌లో ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో దూసుకుపోతోంది. ఏప్రిల్‌లో జియో ఫైబర్ 54,000కి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించింది. దాంతో మొత్తం వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌ను సుమారు 1.66 మిలియన్లకు విస్తరించింది. ఈ వృద్ధి రేటు ఎయిర్‌టెల్ (సుమారు 18,000 సబ్‌స్క్రైబర్లు), బీఎస్ఎన్ఎల్ కంటే ఎక్కువ. జియో ఎయిర్‌ఫైబర్ తెలుగు రాష్ట్రాల్లో మార్కెట్ లీడర్‌గా నిలిచింది. ఏప్రిల్ 2025 నాటికి జియో ఎయిర్‌ఫైబర్ దేశవ్యాప్తంగా 6.14 మిలియన్ల సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. ఏపీ సర్కిల్‌లో జియో ఎయిర్‌ఫైబర్ సబ్‌స్క్రైబర్ బేస్ జనవరి 2025లో 4,27,439 నుంచి ఏప్రిల్‌లో 5,23,000కి పెరిగింది. ఈ విభాగంలో 80%కి పైగా మార్కెట్ షేర్‌ను దక్కించుకుంది.



క్రిప్టో విధానాలపై త్వరలో చర్చా పత్రం

జనంసాక్షి: క్రిప్టో ఆస్తులపై భవిష్యత్ విధాన నిర్ణయాలకు పునాది వేసే వివరణాత్మక చర్చా పత్రాన్ని రూపొందించే చివరి దశలో భారత్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. త్వరలోనే ప్రజలు, ఆర్థిక నిపుణుల ఫీడ్ బ్యాక్ కోసం ఈ చర్చా పత్రాన్ని విడుదల చేస్తామని విశ్వసనీయ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ పత్రం రూపొందించేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు (ఎఫ్ఎస్‌బీ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన సంశ్లేషణ పత్రం నుంచి వివరాలు తీసుకున్నట్లు తెలిసింది. వర్చువల్ డిజిటల్ ఆస్తులపై చర్చాపత్రానికి తుది మెరుగులు దిద్దుతున్నట్లు ఈ ప్రక్రియలో పాల్గొన్న సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చిన తర్వాత క్రిప్టోపై భారతదేశం విస్తృత నియంత్రణ విధానాన్ని రూపొందించేందుకు తోడ్పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు నిపుణులు క్రిప్టో విషయంలో భారత్ వైఖరిని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం 2022లో వర్చువల్ డిజిటల్ ఆస్తుల నుంచి వచ్చే లాభాలపై 30% పన్నును ప్రవేశపెట్టినప్పటికీ చట్టపరమైన గుర్తింపులో తేడాలున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ చర్చాపత్రంలోని అంశాలు అమల్లోకి వస్తే దేశంలో పనిచేస్తున్న అన్ని క్రిప్టో ఎక్స్ఛేంజీలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. గ్లోబల్ క్రిప్టో చర్చల్లో భారత్ ఇప్పటికే ప్రముఖ పాత్ర పోషించింది. జీ20 సదస్సులో గ్లోబల్ రెగ్యులేటరీ రోడ్ మ్యాప్‌ను ముందుకు తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించింది. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల మద్దతుతో ఆ రోడ్ మ్యాప్ పర్యవేక్షణకు పిలుపునిచ్చింది. క్రిప్టో అసెట్ మార్కెట్లు రిస్క్‌తో కూడుకున్న నేపథ్యంలో ఎఫ్ఎస్‌బీ సిఫార్సులను న్యూఢిల్లీ జీ20 లీడర్స్ డిక్లరేషన్ కూడా ఆమోదించింది. గ్లోబల్ డిజిటల్ ఫైనాన్స్ గవర్నెన్స్‌లో భారత్ పాత్రను ఇది బలోపేతం చేసింది.

ఏతో పెనుప్రమాదమే..



రానున్న ఐదేళ్లలో 50 శాతం ఉద్యోగాలు ఉఫ్!

జనంసాక్షి: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా విస్తరిస్తోన్న నేపథ్యంలో జాబ్‌మార్కెట్‌లో దీని ప్రభావం భారీగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దీని ప్రభావం ఇంతకు ముందు ఊహించిన దానికంటే చాలా తీవ్రంగా ఉంటుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోది తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 50 శాతం ఎంట్రీ లెవల్ వైట్ కాలర్ ఉద్యోగాలను ఏఐ ప్రభావితం చేయబోతుందని చెప్పారు. దాంతో నిరుద్యోగ రేటు 20 శాతానికి చేరుకుంటుందని అమోది అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆటోమేషన్ ఇప్పటికే టెక్నాలజీ, ఫైనాన్స్, లా, కన్సల్టింగ్.. వంటి చాలా రంగాల్లోని ఉద్యోగులకు విఘాతం కలిగిస్తోంది. సంక్లిష్టమైన డేటా విశ్లేషణ, కంటెంట్ సృష్టి, చట్టపరమైన పరిశోధన చేసేలా మెషిన్ లెర్నింగ్ నమూనాలు, సాంప్రదాయకంగా ఇంటర్న్‌లు, జూనియర్ ఉద్యోగులు నిర్వహించే పనులను ఏఐ భర్తీ చేస్తోందని అమోది తెలిపారు. ఫలితంగా కంపెనీలు కొత్త గ్రాడ్యుయేట్లను నియమించుకోవడం తగ్గించాయని చెప్పారు. ముఖ్యంగా గతంలో వృత్తిపరమైన ఎదుగుదలకు కీలకంగా ఉన్న ఉద్యోగాల స్థానంలో రిక్రూట్‌మెంట్ గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు. కొవిడ్ ముందు పరిణామాలతో పోలిస్తే పెద్ద టెక్ కంపెనీల్లో ఎంట్రీ లెవల్ నియామకాలు 50% పడిపోయాయని తెలిపారు. ఆటోమేషన్ వర్క్‌ఫ్లోలను క్రమబద్ధీకరిస్తుండడం, వ్యాపారాలకు నిర్వహణ ఖర్చులను తగ్గిస్తుండడంతో ఏఐ కీలకంగా మారిందన్నారు. భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉన్న ప్పటికీ ప్రభుత్వాలు నోరుమెదపడం లేదని అమోది చెప్పారు. ముఖ్యం గా యూఎస్ అడ్మినిస్ట్రేషన్ ఈ అంశంపై మౌనంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. చైనాతో జరుగుతున్న ఏఐ రేసులో ఎదురుదెబ్బలు తగులు తాయనే భయంతో విధాన నిర్ణేతలు నష్టాలను అంగీకరించడానికి వెనుకా డుతున్నారని అంచనా వేశారు. ఏఐ ఆర్థిక వృద్ధికి ఆజ్యం పోస్తుందని, అదే సమయంలో లక్షలాది మంది ఉద్యోగాలకు ప్రమాదకరంగా మారుతుందని అమోది అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్న వేగాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ప్రభావాన్ని తగ్గించడం మానేసి ఈ మార్పులకు సిద్ధంగా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అమోది కోరారు. ఏఐ ఆధారిత ఉద్యోగాలకు అనుగుణంగా ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యాలు పెంచుకునేందుకు వీలుగా రీస్కిల్లింగ్, అప్ స్కిల్ ప్రోగ్రామ్‌ల అవసరాన్ని నొక్కి చెప్పారు.

పులికి చిర్రెత్తుకొచ్చింది

ఇండియన్ టూరిస్ట్‌కు వెన్నులో వణుకు పుట్టించిన ఘటన

రేయ్.. పులిని చూడాలనుకో, తప్పులేదు. పులితో ఫోటో దిగాలనుకో, కొంచెం రిస్క్ అయినా పర్లేదు ట్రై చెయ్యొచ్చు.. అంటూ ఓ పాపులర్ సినిమా డైలాగ్ ఉంటుంది. సరిగ్గా అలాంటి ప్రయత్నమే చేయబోయి తన ప్రాణాలనే రిస్క్‌లో పడేసుకోబోయాడు ఓ భారతీయ టూరిస్టు. ఈ భూమ్మీద పులులకు స్వర్గధామంగా థాయ్‌లాండ్ ఫుకెట్ కు పేరుంది. ఇక్కడికి వచ్చే పర్యాటకులు పులులకు మేత వేయొచ్చు.. ఫొటోలు దిగొచ్చు.. అతిదగ్గరగా వాటితో కొంత సమయం గడపొచ్చు. అదంతా వాటి శిక్షకుల పర్యవేక్షణలోనే జరుగుతుంది. అయితే తాజాగా అక్కడికి వెళ్లిన ఓ భారతీయ పర్యాటకుడికి చేదు అనుభవం ఎదురైంది. తొలుత పులిని తీసుకుని కాస్త దూరం నడిచిన ఆ వ్యక్తి.. దాని శిక్షకుడి సూచన మేరకు దానిని పట్టుకుని ఫొటో దిగే ప్రయత్నం చేయబోయాడు. అయితే ఆ ప్రయత్నం పులికి చిరాకు తెప్పించిందో ఏమో.. ఒక్కసారిగా అతనిపై దాడికి తెగబడింది కట్ చేస్తే.. సిద్ధార్థ శుక్లా అనే వ్యక్తి తన ఎక్స్ ఖాతాలో ఈ ఘటన తాలుకా వీడియోను పోస్ట్ చేయగా అది వైరల్ అయ్యింది. అయితే అది సరిగ్గా ఎప్పుడు జరిగిందనేది మాత్రం అతను పేర్కొనలేదు. కామెంట్ సెక్షన్‌లో ఓ వ్యక్తి ఆ టూరిస్ట్ చిన్నచిన్న గాయాలతో బయటపడినట్లు తెలిపాడు. ఈ ఘటనతో వన్యప్రాణ పర్యాటకంపై విమర్శలు వినవస్తున్నాయి. అసహజ వాతావరణంలో వాటి ప్రవర్తన అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని, కాబట్టి పర్యాటకుల విషయంలో నిర్లక్ష్యం తగదని ఫుకెట్ నిర్వాహకులను నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మహిళా సైనికులకు సవాళ్లుగా ఆరోగ్య సమస్యలు

జనంసాక్షి: మహిళలు సైనిక శిక్షణలో చాలా రకాల ఫిట్‌నెస్ సమస్య లను ఎదుర్కొంటారట. చెప్పాలంటే మగవారి కంటే ఎక్కువ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని చెబుతున్నారు నిపుణులు. ఎందుకంటే మహిళలకు ఉండే ప్రత్యేకమైన శారీరక ధర్మాల రీత్యా వారికి ఈ సమస్యలు అధికమని తెలిపారు. ఇప్పుడిదంతా ఎందుకంటే..గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ట్రైనింగ్‌లో మహిళా సైనికులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు తెరపైకి వచ్చాయి. ఎందుకంటే ఇజ్రాయెల్ ఆర్మీ మహిళా సైనికులకు శిక్షణ ఇవ్వడం అర్థాంతరంగా నిలిపేసింది. అసలు ఇజ్రాయెల్ ఆర్మీ ఆకస్మికంగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది..?. మహిళా సైనికులు శిక్షణ సమయంలో ఎదుర్కొనే ఆరోగ్య సవాళ్లు ఏంటి ..? అంటే.. ఎందుకంటే.. ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఆరోగ్య ప్రమాదాల దృష్ట్యా మహిళా సైనికులకు శిక్షణ ఇవ్వడం అర్థాంతరంగా నిలిపేశాయి. వైద్య నివేదిక ప్రకారం..వారికి శిక్షణ కొనసాగిస్తే మరిన్ని ఆరోగ్య ప్రమాదాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆరోగ్య నివేదిక పేర్కొంది. ఆ నేపథ్యంలోనే మహిళా సైనికులను వినియోగించే మహత్తర కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు(ఐడీఎఫ్) తక్షణమే నిలిపేశాయి. అలాగే శిక్షణ పొందిన మహిళలను శత్రు భూభాగంలో పదాతి దళాలకు పరికరాలు, ఆయుధ సామాగ్రిని అందించడం, గాయపడిన సైనికులను కోలుకునేలా సేవలందించడం తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు స్పష్టం చేశాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా మహిళా పదాతిదళ రిక్రూట్‌మెంట్‌ని కూడా నిలిపేసింది. ఇక ఈపాటికే ఆర్మీ కోర్సుల్లో ఉన్న మహిళలు సైన్యంలో కొనసాగాలి అనుకుంటే..కార్యాలయ విధుల్లో సేవాలందించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇజ్రాయెల్ రక్షణ దళంలో పురుషులకు మహిళలకు సైనిక శిక్షణ ఒకేలా ఉంటుందని, కొన్ని విభాగాల్లో ఇద్దరికి మినహాయింపు ఉంటుందనేది సమాచారం.

జెఫ్ బెజోస్ భారీ ప్లాన్

మెకంజీ షాక్, ప్రియురాలితో రెండో పెళ్లికిముందే జాగ్రత్తపడుతున్న అమెజాన్ వ్యవస్థాపకుడు

అమెజాన్ వ్యవస్థాపకుడు, భూమిపై అత్యంత ధనవంతులలో ఒకరైన జెఫ్ బెజోస్ మరోసారి వార్తల్లోకి వచ్చాడు. అయితే ఇది బిజినెస్ వ్యవహారమో, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించో కాదు. ప్రియురాలితో రెండో పెళ్లికి ముందే బిలియన్ డాలర్ల తన సంపదను కాపాడుకునేందుకు న్యాయపరంగా ఒక కీలకమైన చర్య తీసుకోబోతున్నాడు. అమెరికన్ టీవీ, రిపోర్టర్ లారెన్ సాంచెజ్ తో 2023లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. వచ్చే నెలలో గ్రాండ్ వెడ్డింగ్‌కు ప్లాన్ చేస్తున్నారన్న వార్తలు నెట్టింట్ హల్ చల్ చేస్తున్నాయి. మొదటి భార్యతో విడాకులు, భారీ భరణం నేపథ్యంలో బెజోస్ తాజా ఏర్పాట్టు మరింత ఆసక్తి కరంగా మారాయి. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న తమ వివాహం ఇప్పటికే చాలా అలస్యమైన కారణంగా వీలైనంత త్వరగా తమ వివాహాన్ని చేసుకోవాలని 61 ఏళ్ల జెఫ్ బెజోస్ ప్లాన్ చేస్తున్నాడట. అయితే జెఫ్ 220 బిలియన్ డాలర్ల సంపదను (సుమారు 18.84 లక్షల కోట్ల రూపాయలు) భద్రపరచడానికి ఐరన్ క్లాడ్ ప్రెనప్‌కు సన్నాహాలు చేసుకున్నాడని అంతర్జాతీయ మీడియా వార్తల ద్వారా తెలుస్తోంది. వివాహానికిముందే చేసుకోబోయే ఈ పటిష్ఠ ఒప్పందాన్ని సిద్ధం చేయడంలో బిజీగా ఉన్నందున పెళ్లికి సమయం తీసుకుంటున్నాడట. అటు గ్లోబల్ న్యాయనిపుణులు దీనిపై భారీ కసరత్తే చేస్తున్నారు. వివాహానికి ముందు ఒక జంట వ్రాతపూర్వకంగా చేసుకునే ఒప్పందం. విడాకులు లేదా మరణానికి సంబంధించిన సంభావ్య ఆర్థిక సంక్లిష్టతలను నిర్వహించడానికి ఇది ఒక మార్గం, విడాకుల సందర్భంలో ఆస్తులు , అప్పులు ఎలా విభజించబడతాయో ఇందులో పొందుపరుస్తారు. ముఖ్యంగా ఆయా జంటలు రాష్ట్రం లేదా దేశంలోని నియమ నిబంధనలపై ఆధారపడకుండా వారి స్వంత నిబంధనలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పిస్తుంది. సర్టిఫైడ్ ఫ్యామిలీ లా అటార్నీ ఆల్ఫోన్స్ ప్రొవిన్జియానోను సంప్రదించిన జెఫ్ త్వరలోనే దీనిపై సంతకం చేయనున్నాడు. ప్రస్తుత ఆస్తులు, ఆస్తులు, హోల్డింగ్ పెట్టుబడులు మొదలైన వాటి జాబితా ఉండవచ్చని , వాటిని ప్రత్యేక సంస్థలుగా లేబుల్ చేయవచ్చని వివరించారు. కాబట్టి, భవిష్యత్తులో లారెన్ సాంచెజ్ జెఫ్ వ్యాపార సంస్థల వృద్ధికి తోడ్పడటానికి ముందుకు వచ్చినప్పటికీ, ఒక వేళ విడిపోతే, ఆ సందర్భంలో వాటి యాజమాన్యాన్ని కోల్పోకుండా ఉండేందుకు ఈ జాగ్రత్త. అయితే, వ్యాపారవేత్త తన ఆర్థిక , ఆస్తులన్నింటినీ బహిర్గతం చేయాల్సి ఉంటుంది కాబట్టి ఈ లీగల్ అగ్రిమంట్ డ్రాఫ్టింగ్ కష్టతరంగా మారిందట. ముఖ్యంగా అమెరికాలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు, ఆర్థిక సలహాదారుల బృందంతో సంప్రదింపులు జరగాల్సి ఉంటుందని అంచనా. అంతేకాదు ఇది సాధారణంగా రెండు వైపులా న్యాయవాదుల బృందాలను కలిగి ఉండే సుదీర్ఘ ప్రక్రియ. దీనికి చెల్లింపులు కూడా భారీ మొత్తంలోనే ఉంటాయి. ఇరు పార్టీల అంగీకారంతో జరిగే ఈ ముందస్తు ఒప్పందానికి చర్చోపచర్చలు, అంగీకారాలు అవసరమంటున్నారు నిపుణులు. కేన్స్ సమీపంలో 500 మిలియన్ డాలర్ల సూపర్‌యాచ్‌లో లారెన్‌కు జెఫ్ ప్రపోజ్ చేసిన తర్వాత ఈ జంట 2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. అప్పటి నుండి, ఈ జంట అనేక ఈవెంట్లకు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. రూ. 5 వేల కోట్లు ఖర్చుతో అత్యంత ఘనంగా జెఫ్ రెండోపెళ్లి జరగనుందని సమాచారం. అమెజాన్ బాస్ జెఫ్ బెజోస్ 1993లో మెకంజీ స్కాట్‌ను పెళ్లి చేసుకున్నాడు.. వీరికి నలుగురు పిల్లలు పుట్టారు. అయితే 25 ఏళ్ల దాంపత్యం జీవితం తరువాత 2019లో విడాకుల ప్రకటన చేయడం యావత్ ప్రపంచాన్ని విస్మయపర్చింది. అయితే మెంకజీతో విడాకులకు ముందు (2018) నుంచే జెబోస్, 54 ఏళ్ల మహిళా జర్నలిస్ట్ లారెన్ శాంచెజ్‌తో డేటింగ్‌లో ఉన్నాడు. కొన్నాళ్లకు విలాసవంతమైన నౌకలో 2.5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.21 కోట్ల) డైమండ్ రింగ్‌తో ఆమెకు ప్రపోజ్ చేశాడు. అటు లారెన్ శాంచెజ్‌కు ఇప్పటికే రెండుసార్లు వివాహమైంది. పాట్రిక్ వైట్ సెల్ తో, పెళ్లి ఇద్దరు పిల్లలు తరువాత విడాకులు తీసుకుంది. ఆ తరువాత మాజీ ఎన్ఎఫ్ఎల్ ఆటగాడు టోనీ గోంజెలెజ్‌ను పెళ్ళాడింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. చరిత్రలోనే అత్యంత ఖరీదైన విడాకులు అంటే జెఫ్, మెకంజీదే. అమెజాన్ కేవలం ఆన్‌లైన్ పుస్తక రిటైలర్‌గా ఉన్నప్పుడు వివాహం, అమెజాన్ విజయంలో అండగా నిలిచిన అతని మాజీ భార్యకు కంపెనీలో నాలుగు శాతం వాటా లభించింది. దీంతో ఆమె అత్యంత ధనవంతురాలైన మహిళల జాబితాలో చేరింది.

చత్తీస్‌గఢ్‌లో ఐఈడీ పేలుడు

ఈ క్రమంలో ఐ ఈడీ పేలి గోటే జోగా, నాగయ్య, బద్వే సునీల్ గాయపడ్డారు. గాయపడిన వారి గురించి సమాచారం అందిన వెంటనే అంబులెన్స్‌ను సంఘటనా స్థలానికి పంపారు. క్షతగాత్రులకు మద్దెడు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు అందిస్తున్నారు. మద్దెడు పోలీస్ స్టేషన్లో ఈ మేరకు కేసు నమోదైంది.

ఇందిరమ్మ ఇల్లు రాలేదని నిరుపేద ఆత్మహత్య

యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకుని, జాబితాలో పేరు వచ్చినా చివరిలో తొలగించబడడంతో తీవ్ర మనస్థాపానికి గురైన దొడ్డి అశోక్ (44) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. "నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం" అని చేతిపై రాసుకొని బలవన్మరణానికి పాల్పడిన అశోక్ భార్య, ముగ్గురు ఆడపిల్లలను వదిలి వెళ్లాడు. సొంత ఇల్లు లేక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడిన అశోక్ మృతి గ్రామస్తులను కలచివేసింది. కాంగ్రెస్ నాయకుల మోసంతోనే తన భర్త చనిపోయాడని మృతుని భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యాచారం, మే 30(జనం సాక్షి) : ఇందిరమ్మ ఇల్లు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ (44) అనే వ్యక్తి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి సొంతిల్లు లేకపోవడంతో ఇందిరమ్మ లిస్టులో అతని పేరు సైతం వచ్చింది. కానీ చివరిలో తన పేరు లిస్టులో లేకపోవడంతో అతను తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గ్రామంలో ఇల్లు మంజూరైన వారందరూ ఇండ్ల నిర్మాణానికి ముగ్గ పోసుకొంటున్నారు. కానీ అశోక్ పేరు లేకపోవడంతో అతను ఆవేదన చెందాడు. ఇంట్లో తెల్ల వారుజామున ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. నా చావుకు కారణం ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేసిన కాంగ్రెస్ నాయకులు అని తన చేతిపై రాసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. చింతపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అశోక్ మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో పాటు బీఆర్ఎస్, సీపీఎం వంటి పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. కుటుంబ ఆధారస్తంభాన్ని కోల్పోయిన బాధలో సభ్యుల ఆక్రందనలు హృదయాలను కలచివేశాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

మృతుడి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు

మృతుడి కుంటుంబనికి 120గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మాంజూరు చేస్తామని ఏసీపీ రాజు, తహసీల్దార్ అయ్యప్ప హామీతో మృతదేహాన్ని గ్రామపంచాయితీ నుండి పోస్ట్ మార్టం కొరకు ఆసుపత్రికి తరలించారు

అప్పు, విడాకుల కక్షతో స్నేహితుడి హత్య

రాజేంద్రనగర్, మే 30 (జనం సాక్షి) : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన ఓ హత్య కేసు కలకలం రేపింది. అప్పు తీర్చకపోవడంతో పాటు తన మొదటి భార్య విడాకులకు కారణమైన స్నేహితుడిని ఓ వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో వివరాల ప్రకారం, వరంగల్‌కు చెందిన సాయి కార్తీక్, పులివెందులకు చెందిన సిద్ధార్థ రెడ్డిలు గత కొన్నేళ్లుగా స్నేహితులుగా ఉన్నారు. సిద్ధార్థ రెడ్డి, కార్తీక్‌కు వ్యాపారం కోసం రూ.8 లక్షలు అప్పుగా ఇచ్చాడు.

ఒప్పంద గడువు దాటినా కార్తీక్ అప్పు తీర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సిద్ధార్థ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశాడు. అయినా కార్తీక్ కాలయాపన చేస్తూ బెదిరింపులకు దిగడంతో కక్ష పెంచుకున్న సిద్ధార్థ, పథకం ప్రకారం కార్తీక్‌తో పాటు మరో స్నేహితుడు నవీన్‌ను మద్యం సేవనానికి ఆహ్వానించాడు. మద్యం మత్తులో కార్తీక్‌తో డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగింది. అదే సమయంలో సిద్ధార్థ, కార్తీక్‌పై గ్యాస్ స్టవ్‌తో దాడి చేసి, కూరగాయలు తరిగే కత్తితో హతమార్చాడు. కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందగా, నవీన్‌పై కూడా దాడి జరిగింది. అయితే, నవీన్ తృటిలో తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాడు.

హత్య తర్వాత తప్పించుకునేందుకు ప్రయత్నించిన సిద్ధార్థ రెడ్డిని స్థానికులు పట్టుకున్నారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

బీజేపీ వన్ టౌన్ కార్యదర్శిగా పాలెపు రాము

ఖమ్మం టౌన్ (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ ఖమ్మం ఒకటో పట్టణ కార్యదర్శిగా పాలెపు రాము నియమితులయ్యారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరీ కోటేశ్వరావు ఈ నియామకం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఇచిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని, రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఏర్పాట్లు

- ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీలో కూలర్లు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మే 30 (జనం సాక్షి) : జూన్ 2న జరగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ వేడుకల కోసం చేయాల్సిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

వేడుకల వేదికను ఆకర్షణీయంగా, పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సౌండ్ సిస్టమ్, నిరంతర విద్యుత్ సరఫరా, విఐపిలు, ప్రజలు, విద్యార్థుల కోసం ప్రత్యేక గ్యాలరీలు, ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలు అందజేయాలని సూచించారు. మినట్ టు మినట్ షెడ్యూల్‌ను రూపొందించాలని, ముఖ్య అతిథి గౌరవ వందనం, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వ కార్యక్రమాల శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ సందర్శనలను సమర్థవంతంగా ప్లాన్ చేయాలని ఆదేశించారు.

ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు పూర్తి స్థాయిలో టెంట్‌లు, ప్రతి గ్యాలరీలో కూలర్లు ఏర్పాటు చేయాలని, వర్షాభావ పరిస్థితులకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విఐపిలకు ప్రత్యేక రిఫ్రెష్‌మెంట్‌లు, సాధారణ ప్రజలకు స్నాక్స్, త్రాగునీరు, పండ్లు, ప్రెస్ గ్యాలరీ, సీటింగ్ ఏర్పాట్లను ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ప్రదర్శించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సారూ.. సౌలతులు కల్పించండి

- కాలిపోయి 6 నెలలు గడిచిన రీపేరుకు నోచుకొని ఎస్సీ కాలనీలోని బోర్లు
- విద్యుత్ లైట్లు లేక చీకటిలోనే దహన సంస్కారాలు
- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా స్పందనేది
- తక్షణ చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం : స్థానిక ప్రజలు

కీసర, మే 30 (జనం సాక్షి): దమ్మాయిగూడా మున్సిపాలిటీలో చీరాల గ్రామం విలినమైనప్పటి నుంచి కనీస సౌకర్యాలు గ్రామానికి అందించే పరిస్థితులు లేవు, సమస్యల పై స్పందించే నాయకులు గాని, అధికారులు గాని కరువయ్యారు. అందుకు నిదర్శనం గ్రామంలో ఎస్సి కాలనిలో గత ఆరు నెలలుగా ప్రాథమిక, కనీస అవసరాలు తీర్చే బోర్ కాలిపోతే ఇప్పటి వరకు రిపేర్ చేయడం లేదు అప్పటి స్పెషల్ ఆఫీసర్ సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా మండల ఎంఈఓ పరిశీలించి సెక్రెటరీకి చెప్పినా వృధా ప్రయాసే అయ్యింది. అతిముఖ్యమైన విషయం వైకుంఠధామంలో కనీసం నీటి వసతి కానీ, లైట్లు కానీ లేని పరిస్థితి చిమ్మనీ చీకట్లో ఇటీవల కాలంలో దాదాపు నాలుగు మృతుదేహాలను దహణసంస్కారాలు నిర్వహించడం జరిగింది. అదేరోజు ఎలక్ట్రికల్ ఇంచార్జ్ కి సంబంధిత ఫోటోలు, వీడియోలు పంపించిన చూద్దాం అన్నాడే తప్ప ఇంతవరకు ఒక లైటు వేయలేకపోయారు. ఈ రెండు ప్రధాన సమస్యలను దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ ద్రుష్టికి తీసుకెళ్లగా కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కనీసం స్పందించడం లేదు. వీటన్నికి కారణం దళితవాడ అనుకోనా... లేక ఎలక్షన్లు లెవనా? కనీస మౌలిక సదుపాయాలు కల్పించడానికి కూడా రాజకీయ నాయకులతో పైరవిలు చేయాలా? ముఖ్యంగా వార్డు ఆఫీసర్ బాధ్యత వహించి బోరు రిపేరు చేయించి లైట్లను తక్షణమే వేయాలని లేనిచో కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

మేడారంలో రేపు విత్తన పండుగ

తాడ్వాయి : మండలంలోని మేడారంలో ఆదివారం సమ్మక్క సారలమ్మల పూజారులు విత్తన పండుగను నిర్వహించనున్నారు. వేకువజామున డోలు వాయిద్యాలు నడుమ గ్రామ సమీప అడవిలోకి పూజారులు వారి కుటుంబ సభ్యులు కలిసి వనభోజనాలకు తరలి వెళ్తారు. అనంతరం ప్రకృతి దేవతలకు నైవేద్యాలు సమర్పించిన అనంతరం ఎండిన ఇప్ప పూలను ఎరుపు రంగు గుడ్డలో కట్టి ఒక చెట్టుకు కడతారు. అనంతరం కార్తెలను గ్రామ పెద్దలు నిర్ణయిస్తారు. వీటికి అనుగుణంగా పూజారులు విత్తనాలు నాటుకోవడం, కూరగాయల సాగు చేయడం తదితర కార్యక్రమాలను ఈ కార్తెలను అనుసరించి చేపట్టనున్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

చొప్పదండి,మే 30(జనంసాక్షి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో భద్రాద్రి క్రికెట్ టీం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న సిపిఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా చొప్పదండి పట్టణంలోని 14 వార్డుల నుండి 14 జట్లు పోటీలలో పాల్గొనగా 13 వార్డు నాలుగో వార్డు లు ఫైనల్కు చేరుకోగా ఫైనల్ లో 13వ వార్డు నాలుగో వార్డుపై గెలుపొంది 20వేల నగదు బహుమతులు చేసుకుంది .బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 13వ వార్డుకు 20వేల నగదు తో పాటు షీల్డ్ నాలుగో వార్డ్ కు పదివేల నగదు తో పాటు షీల్డ్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి చొప్పదండి పట్టణంలోని 14 వార్డుల్లో ఉన్న క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా సిపిఎల్ పోటీలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్ రాజిరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. నాలుగు సంవత్సరాలుగా సజావుగా సిపిఎల్ పోటీలలో పాల్గొంటు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. సిపిఎల్ పోటీలలో గెలుపొందిన 13 వ వార్డు క్రీడాకారులను నాలుగో వార్డ్ క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎల్ క్రికెట్ పోటీ నిర్వాహకులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై జిల్లా విద్యాశాఖ కొరడా

రాజేంద్రనగర్, మే 30 (జనం సాక్షి) : గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీలోని పుప్పాలగూడ శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై జిల్లా విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకుంది. కనీస సౌకర్యాలు లేకుండా, అర్హత గల ఉపాధ్యాయులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నందుకు ఎంఈఓ విజయ్ కుమార్ ఈ స్కూల్ అనుమతులను రద్దు చేసి, సీజ్ చేశారు. గత ఏడాది నుంచి తల్లిదండ్రుల నుంచి ఈ పాఠశాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, సరైన సౌకర్యాలు కల్పించకుండా, అనర్హ ఉపాధ్యాయులతో స్కూల్ నడుపుతున్నారని ఆరోపణలు వచ్చాయి. గత ఏడాది యాజమాన్యాన్ని హెచ్చరించినప్పటికీ, సౌకర్యాలు మెరుగుపరచకుండా ఈ ఏడాది కొత్త అడ్మిషన్లు ప్రారంభించడంతో జిల్లా విద్యాశాఖ స్కూల్‌ను సీజ్ చేసింది. ఈ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు.

పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

ఎంపీ వద్దిరాజును కలిసిన ఏల్ఏచ్పీఏస్ నాయకులు

ఖమ్మం టౌన్ (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఏల్ఏచ్పీఏస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఏల్ఏచ్పీఏస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ల ఆధ్వర్యాన పలువురు నాయకులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపర్చాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మైదాన ప్రాంతాలలో ఐటీడీఏలను నెలకొల్పాలని కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈవిధంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజుకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజేష్, దశరథ్ నాయక్ ల వెంట ఏల్ఏచ్పీఏస్ నాయకులు శివాజీ నాయక్, నందూ నాయక్, గణేష్ నాయక్, లాలునాయక్ తదితరులు ఉన్నారు.

మేసన్ థేమ్స్‌ను ప్రశంసించిన జెరార్డ్ బట్లర్

ఖైరతాబాద్, మే 30 (జనం సాక్షి) : యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్) డిస్నవరీ ద్వారా డిస్ట్రి బ్యూట్ చేసిన డ్రీమ్‌వర్క్స్ అనిమేషన్‌లు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సినిమా 'హౌటు ట్రైన్ యువర్ డ్రాగన్' ను లైవ్-యాక్షన్ ఎపిక్‌గా తిరిగి ప్రెజెంట్ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇది 2025 జూన్ 13న థియేటర్‌లలో విడుదల కానుంది. మూడు సార్లు అకాడమీ అవార్డు నామినీ, గోల్డెన్ గ్లోబ్ విజేత డీన్ డెబ్లాయిస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో, బెర్క్ అనే ఊరులోని మాయాజాలాన్ని కొత్తగా పరిచయం చేయనున్నారు. ఈ కథలో కేంద్ర పాత్ర హికప్‌గా మేసన్ థేమ్స్ కనిపించనున్నాడు. చాతుర్యం, ధైర్యంతో కూడిన పాత్ర ఇది. బాప్టా నామినీ నికో పార్కర్, ధైర్యవంతమైన అస్ట్రిడ్‌గా నటించనున్నారు. హికప్ తండ్రిగా, బెర్క్ నాయకుడిగా, స్టోయిక్ ది వాస్ట్ పాత్రలో జెరార్డ్ బట్లర్ మళ్లీ తెరపై దర్శించనున్నారు. అలాగే నిక్ ఫ్రాస్ట్, జూలి యన్ డెనిసన్, గాబ్రియల్ హెూవెల్, బ్రోన్విన్ జేమ్స్, హ్యారీ ట్రెవాల్డ్‌విన్, రూత్ కోడ్, పీటర్ సేరఫినోవిచ్, ముర్రే మాకార్తర్ తదితరులు కూడా నటిస్తున్నారు.

వేములవాడ రాజన్న గోశాలలో ఘోరం

తిప్పాపురంలోని గోశాలలో ఎనిమిది కోడెలు మృతి

గుట్టు చప్పుడు కాకుండా మూలవాగులో కోడెలను పాతిపెట్టిన సిబ్బంది

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 30 (జనంసాక్షి) : శివుని వాహనమైన నందీశ్వరున్ని భగవంతుడిలా చూడాల్సిన వారు నిర్లక్ష్యం చేయడంతో రోజు పదుల సంఖ్యలో కోడెలు మృత్యువాత పడుతూనే ఉన్నాయి. ఏటా రూ 100 కోట్ల ఆదాయం ఉన్న వేములవాడ రాజన్న ఆలయంలో అధిక ఆదాయం కోడె మొక్కు ద్వారానే వస్తుంది. తిప్పాపురంలోని గోశాలలో 450 కోడేలు ఉండేందుకు అనుకూలం, కానీ పరిమితికి మించి కోడెలను ఉంచడంతో, అవి ఊపిరాడక, ఒకటినొకటి పొడుచుకుంటూ మరణిస్తున్నాయి.

గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిమితికి మించి ఉన్న కోడెలను పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులకు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడంతో ఆలయ అధికారులు కొన్ని కోడెలను రైతులకు అందజేశారు. ఈ క్రమంలో అవి పక్కదారి పట్టడంతో వెంటనే కోడెలను పంపిణీ చేయడం నిలిపివేశారు. శుక్రవారం ఉదయం 8 కోడెలు మృతి చెందడంతో వాటిని గుట్టు చప్పుడు కాకుండా తరలించి వాటిని మూలవాగులో ఖననం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, దేవాదాయ శాఖ ఉన్నతాదికారులు కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గోశాలలో ఇప్పటికే 1200 కోడెలు ఉండడం వాటి నిర్వహణ కొరకు తగినంత సిబ్బంది లేకపోవడం ఒక కారణం. గోశాలలో సరైన నిర్వహణ లేక కోడేలు చనిపోతున్నాయంటూ భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రతిరోజు కోడెలు చనిపోతున్న ఆలయ ఈవో,సిబ్బంది పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహించడంతో, ఆలయ అధికారుల తీరుపై హిందూ సంఘాలు రాజన్న భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దక్షణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడె మొక్కుపై రూ. 22 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన నిజ కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. గతంలో కూడా గోశాలలో సరైన ఏర్పాటు లేక కోడేలు చనిపోయాయి. రాజన్న ఆలయానికి కోడెలతో కోట్ల ఆదాయం వస్తున్న కోడెల సంరక్షణలో మాత్రం ఆలయ అధికారులు విఫలమవుతున్నారు.



జిల్లా కలెక్టర్ ఆదేశాలు.. గోశాలలో పరిశీలన

గోశాలలో పరిమితికి మించి కోడెల వల్ల ఇబ్బందులు

వేములవాడలోని తిప్పాపూర్ గోశాలలో శుక్రవారం 8 కోడెలు మరణించిన సంఘటనపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ స్పందించారు. జిల్లాలోని పశువైద్య బృందం హుటాహుటిన వేములవాడ గోశాలకు వెళ్లి పరిస్థితి సమీక్షించాలని జిల్లా కలెక్టర్‌తో పాటు, జిల్లా పశువైద్యాధికారి ఆదేశించడం తో ఐదుగురు పశు వైద్యుల బృందం గోశాలను పరిశీలించారు. వైద్య బృందం గోశాల పరిశీలించిన అనంతరం పశువైద్యాధికారి అంజిరెడ్డి మాట్లాడుతూ తిప్పాపురం గోశాలలో 450 కోడెలను సంరక్షించేందుకు మాత్రమే షెడ్ల నిర్మాణం ఉందన్నారు. ప్రస్తుతం 1200 కోడెలు గోశాలలో ఉండడం ఒక కారణమన్నారు. అదనంగా కోడేలు ఉండడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. గోశాలలో సరైన డ్రైనేజీ లేకపోవడం, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గోశాల మొత్తం బురదమయంగా మారి కోడెల తొక్కి సలాటలో మరణిస్తున్నాయన్నారు. భక్తులు స్వామివారికి సమర్పించే నిజకోడె దూడలలో పాలు మరువనివి, జెర్సీ దూడలను ఆలయా ఆవరణంలో వదిలి వెళ్ళడంతో వాటిని ఆలయ సిబ్బంది గోశాలకు తరలిస్తున్నారని తెలిపారు. గోశాలలో సరిపడా సిబ్బంది లేకపోవడం కూడా ప్రధాన కారణమన్నారు. గోశాలలో ఉన్నటువంటి కోడెలకు పూర్తిస్థాయి దాన కూడా అందడం లేదని తెలిపారు. గోశాల పరిస్థితిని పూర్తిగా పరిశీలించమని జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. ఆయన వెంట వేములవాడ పశువైద్యాధికారి అభిలాష్, తరుణ్, వంశీ, గోశాల సూపర్డెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో వరల్డ్ రికార్డ్

జ్యోతి యర్రాజీ వరుసగా రెండో స్వర్ణం

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భారత్ అదరగొడుతోంది. గురువారం ఒక్కరోజే భారత అథ్లెట్లు మూడు స్వర్ణాలు సాధించగా, మొత్తం ఆరు పతకాలు వచ్చాయి. తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి వరుసగా రెండో స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే, జ్యోతి యర్రాజి, కుంజా రజితతో కూడిన భారత మహిళల రిలే జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. లాంట్ జంప్ లో అన్సీ సోజన్ రజతం నెగ్గగా, శైలిసింగ్ కాంస్య పతకం సాధించింది. భారత పురుషుల రిలే టీమ్ రజతం నెగ్గింది.విశాఖకి చెందిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో సత్తా చాటుతూ వరుసగా రెండో స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి యర్రాజీ బంగారం ఒడిసిపట్టింది. కేవలం 12.96 సెకన్లలో ముగించి రికార్డ్ టైమింగ్ తో స్వర్ణం కొల్లగొట్టింది. 2022లో చైనాకు చెందిన సున్ యువీ, 1998లో కజకిస్తాన్‌కు చెందిన ఓల్గా షిషిజినాల పేరిట ఉన్న 13.04 సెకన్ల ఛాంపియన్‌షిప్ రికార్డును జ్యోతి యర్రాజీ బద్దలుకొట్టింది. కాగా, 2023లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో జ్యోతి యర్రాజి స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ ను కేవలం 13.09 సెకన్లలో పూర్తి చేసింది. ఈ విభాగంలో 2 లేక అంతకంటే ఎక్కువసార్లు స్వర్ణం సాధించిన అయిదో మహిళా అథ్లెట్‌గా నిలిచింది. పథకం గురించి, స్వర్ణం గురించి ఆలోచిస్తే కంగారు మొదలువుతుంది. అందుకే బెస్ట్ టైమింగ్ తో లక్ష్యాన్ని పూర్తిచేయడంపై ఫోకస్ చేయడంతో ఇది సాధ్యమైందని స్వర్ణం నెగ్గిన తరువాత జ్యోతి అన్నారు.

పంజాబ్ బ్యాటింగ్‌పై దిగ్గజ క్రికెటర్ మండిపాటు

ఐపీఎల్ క్వాలిఫయర్ 1 రంజుగా సాగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. లీగ్ దశలో తిరుగులేని విజయాలతో దూసుకెళ్లి, టాప్ పొజిషన్ లో నిలిచిన పంజాబ్ కింగ్స్ .. తమ పాత తరహా ఆటనే మరోసారి పునరావృతం చేసింది. ముఖ్యంగా నిర్లక్ష్య పూరిత బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశ పరిచింది. తాజాగా పంజాబ్ బ్యాటర్ల శైలిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తూర్పార పట్టాడు. క్వాలిఫయర్ 1 లాంటి మ్యాచ్ లో ఇలాంటి బ్యాటింగ్ ప్రదర్శనను అస్సలు ఎక్స్పెక్ట్ చేయలేదని వాపోయాడు. తమ షాట్లతో బ్యాటర్లు సూసైడ్ లాంటి ఆటతీరును ప్రదర్శించాడని ధ్వజమెత్తాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటవగా, ఆర్సీబీ కేవలం పది ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి ఫైనల్లోకి అర్హత సాధించింది.

ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్

జూన్ 6వ తేదీన ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య రెండో అన్‌అఫీషియల్ టెస్టు ప్రారంభంకానున్నది. ఇక సీనియర్ మెన్స్ క్రికెట్ జట్టు జూన్ 13వ తేదీన ప్రాక్టీసు మ్యాచ్ ఆడనున్నది. 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జూన్ 20వ తేదీ నుంచి లీడ్స్‌లో ప్రారంభంకానున్నది.

ముంబై: టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్.. హుటాహుటిన ఇంగ్లండ్ వెళ్లనున్నాడు. సోమవారం అతను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు రెఢీ అవుతున్న సీనియర్ టీమిండియా క్రికెటర్.. ప్రిపరేషన్ కోసం ముందే వెళ్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపు ఆడిన కేఎల్ రాహుల్.. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో టూరు చేస్తున్న ఇండియా ఏ జట్టు తరపున ఆడాలనుకుంటున్నాడు. సీనియర్ల టెస్టు సిరీస్‌కు ఎంపికైన అతను.. ప్రాక్టీసు కోసం ముందే ఇంగ్లండ్‌కు వెళ్లాలనుకుంటున్నాడు. దీని కోసం అతను బీసీసీఐ నుంచి పర్మిషన్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది.
ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు టెస్టు మ్యాచ్ ఆడనున్నది. మే 30వ తేదీ నుంచి క్యాంటర్ బరీలో తొలి టెస్టు జరగనున్నది అయితే ఆ మ్యాచ్‌ను రాహుల్ అందుకోలేదు. కానీ రెండవ మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతి పొందిన కేఎల్ రాహుల్.. తొందరగా ఇంగ్లండ్ వెళ్లేందుకు రెఢీ అయ్యాడు. సోమవారం ఇంగ్లండ్‌కు రాహుల్ వెళ్తున్నాడని, ఇండియా ఏ తరపున రెండో అనధికార టెస్టులో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

చేపలు పడుతూ ఎంజాయ్ చేస్తున్న మహి

ఐపీఎల్ 2025 (ఇండియన్ ప్రీమియర్ లీగ్) నుండి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అనంతరం కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోని తన స్వస్థలం రాంచీకి వెళ్లాడు. ఇప్పుడు మహికి సంబంధించి ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన ఫాం హౌజ్‌లో ధోనీ చేపలు పడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యా యి. అయితే ధోనీ ఐపీఎల్ నుంచి నిష్క్రమించిన తర్వాత తన రిటైర్మెంట్ గురించి ఎదురైన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..తాను రాంచీకి వెళ్తానని అక్కడే చాలా సమయం గడుపుతానంటూ చెప్పుకొచ్చాడు. అన్నట్లుగా ధోనీ రాంచీలోని తన ఫాంహౌజ్ కు వెళ్లాడు. ధోనీకి కాస్త సమయం దొరికితే చాలు తన ఫాంహౌజ్ లో వాలిపోతుంటాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమించగానే, మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ గురించి చర్చ చాలా తీవ్రంగా మారింది. ధోనీ తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ అనుకున్నారు. అయితే, ఇప్పటివరకు అలాంటి అధికారిక సమాచారం ఏదీ బయటకు రాలేదు. పదవీ విరమణ విషయంపై ధోని మాట్లాడుతూ... రాబోయే 4-5 నెలలు వేచి ఉండి కష్టపడి పనిచేస్తానని చెప్పాడు. దీని తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటానని తెలిపాడు.

వెస్టిండీస్‌పై భారీ విజయం

ఇంగ్లాండ్ వన్డే చరిత్రలో అరుదైన ఘనత

అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లాండ్ జట్టు సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. గురువారం బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ రెండు విశ్వ రికార్డులను సొంతం చేసుకుంది, ఇది వన్డే క్రికెట్ చరిత్రలో అరుదైన ఘనతగా నిలిచింది.
టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ బ్యాటర్లు విధ్వంసకర ఆటతీరుతో చెలరేగారు. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించారు. బెన్ డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జాకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించగా, జామీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఈ ఇన్నింగ్స్‌లో గమనార్హమైన విషయం ఏమిటంటే, ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ సాధించకుండా 400 పరుగుల మార్క్ చేరుకోవడం. వన్డే చరిత్రలో ఒక్క సెంచరీ లేకుండా 400 పరుగులు సాధించిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. అంతేకాదు, ఈ మ్యాచ్‌లో ఏడుగురు బ్యాటర్లు 30 పరుగులకు పైగా స్కోర్ చేశారు, ఇది కూడా వన్డే క్రికెట్‌లో తొలిసారి జరిగిన అరుదైన ఘటన.
401 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ ఇంగ్లాండ్ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. కేవలం 26.2 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌట్ అయింది. జామీ ఓవర్టన్, సకీబ్ మహమూద్ తలో మూడు వికెట్లు, ఆదిల్ రషీద్ రెండు వికెట్లు, బ్రైడన్ కార్స్, జాకబ్ బెథెల్ చెరో వికెట్ సాధించారు. ఈ భారీ విజయంతో ఇంగ్లాండ్ సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.
ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ నాయకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. బ్రూక్ స్వయంగా ఐదు క్యాచ్‌లు పట్టి, వన్డే క్రికెట్‌లో ఒక కెప్టెన్‌గా ఐదు క్యాచ్‌లు సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ విజయం ఇంగ్లాండ్ జట్టు యొక్క బ్యాటింగ్ లోతు, బౌలింగ్ శక్తిని ప్రదర్శించింది.
రెండు జట్టుల మధ్య రెండో వన్డే జూన్ 1న కార్డిఫ్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పుంజుకుని సిరీస్‌ను సమం చేస్తుందా లేక ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందా అనేది ఆసక్తికరంగా ఉంది. ఈ విజయంతో ఇంగ్లాండ్ జట్టు తమ సత్తాను నిరూపించుకుని, వన్డే క్రికెట్‌లో కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ రికార్డులు, విజయం ఇంగ్లాండ్ క్రికెట్ అభిమానులకు గర్వకారణంగా నిలుస్తాయి.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరుకుంది. గురువారం ముల్లాన్‌పూర్‌లో జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి, తొమ్మిదేళ్ల తర్వాత ఆర్సీబీ టైటిల్ ఫైట్‌కు అర్హత సాధించింది. ఈ సీజన్‌లో నిలకడైన ఆటతీరుతో రాజస్థాన్ రాయల్స్‌తో ఫైనల్‌కు దూసుకెళ్లిన ఆర్సీబీ అభిమానులు ఉత్సాహంతో ఉన్నారు. అయితే, జట్టు యొక్క స్టార్ ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ ఫైనల్ మ్యాచ్‌లో ఆడతాడా అనే ఆందోళన అభిమానులను వెంటాడుతోంది.

ఫైనల్‌లో టిమ్ డేవిడ్ ఆడతాడా?

టిమ్ డేవిడ్ ఈ సీజన్‌లో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో వచ్చి, డెత్ ఓవర్లలో తన సత్తా చాటి, జట్టుకు కీలక ఇన్నింగ్స్‌లు అందించాడు. అతని ఫీల్డింగ్ నైపుణ్యం కూడా జట్టుకు బలాన్ని చేకూర్చింది. కానీ, మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ సమయంలో గాయపడ్డాడు. ఈ హామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా అతను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లతో పాటు క్వాలిఫయర్ మ్యాచ్‌కు కూడా దూరమయ్యాడు. ఈ గాయం అతని ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలపై అనిశ్చితిని సృష్టించింది.
ఆర్సీబీ క్వాలిఫయర్‌లో విజయం సాధించడంతో, ఫైనల్ మ్యాచ్‌కు ఇంకా నాలుగు రోజుల సమయం ఉండటం అభిమానులకు ఆశను కలిగిస్తోంది. టిమ్ డేవిడ్ గాయం నుంచి కోలుకుని ఫైనల్‌కు తిరిగి వస్తాడని వారు ఆశిస్తున్నారు. అతను జట్టులో ఉంటే, డెత్ ఓవర్లలో అతని బ్యాటింగ్ మ్యాచ్ ఫలితాన్ని మార్చగలదని, అతని ఫీల్డింగ్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుందని అభిమానులు విశ్వసిస్తున్నారు. ఐపీఎల్ కెరీర్‌లో 60 సిక్సర్లు కొట్టిన టిమ్ డేవిడ్, ప్రత్యర్థి బౌలర్లకు సవాల్ విసిరే సామర్థ్యం ఉన్న ఆటగాడు.
ఒకవేళ టిమ్ డేవిడ్ ఫైనల్‌కు అందుబాటులో లేకపోతే, అతని స్థానంలో లియామ్ లివింగ్‌స్టోన్ ఆడే అవకాశం ఉంది. అయితే, ఈ సీజన్‌లో లివింగ్‌స్టోన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడం అభిమానులకు ఆందోళన కలిగిస్తోంది. ఆర్సీబీ చివరిసారి 2016లో ఫైనల్ ఆడినప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయింది. ఈసారి, 17 ఏళ్ల టైటిల్ కరువును తీర్చి, ఛాంపియన్‌గా నిలవాలని ఆర్సీబీ ఆశిస్తోంది. టిమ్ డేవిడ్ ఫైనల్‌లో ఆడితే, జట్టు బ్యాటింగ్ లైనప్ మరింత బలోపేతమవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. అతను ఆడతాడా లేదా అనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది.

ఆర్సీబీ గెలవకపోతే, నేను నా భర్తకు విడాకులిస్తా

ఆర్సీబీ మ్యాచ్ లో ఓ యువతి విచిత్రమైన ప్లకార్డ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొమ్మిదేళ్ల తర్వాత ఐపీఎల్ ఫైనల్‌కు అర్హత సాధించింది. గురువారం పంజాబ్‌తో ముల్లాన్‌పుర్ వేదికగా జరిగిన క్వాలిఫయర్- 1 మ్యాచ్?లో ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఇక ఫైనల్‌లోనూ ఇదే జోరు ప్రదర్శించి తొలి టైటిల్ సాధించాలని ఆర్సీబీ అభిమానులు ఆశిస్తున్నారు.ఇదిలా ఉంటే, క్వాలిఫయర్ మ్యాచ్ జరిగింది ముల్లాన్‌పుర్‌లోనైనా స్టేడియమంతా ఆర్సీబీ అభిమానులతో నిండిపోయింది. అది తటస్థ వేదికైనప్పటికీ, మ్యాచ్ జరుగుతున్నంతసేపూ ఆర్సీబీ హోం గ్రౌండ్‌లా అనిపించింది. ఈ క్రమంలోనే మ్యాచ్ చూడడానికి స్టేడియానికి వచ్చిన ఓ యువతి విచిత్రమైన ప్లకార్డ్‌తో కెమెరా కంట చిక్కింది. 'ఒకవేళ ఫైనల్‌లో ఆర్సీబీ గెలవకపోతే, నేను నా భర్తకు విడాకులు ఇస్తాను' అని దానిపై రాసి ఉంది. ఇది చూసి నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'డివోర్స్ ఇవ్వడానికి రెడీగా ఉండు', 'ఆమె భర్త అదృష్టవంతుడు' అని నెటిజన్లు ఫన్నీగా కామెంట్ చేస్తున్నారు.మరోవైపు, ఆర్సీబీ ఫ్యాన్స్ 'ఈసాల కప్ నమ్‌దే' అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. తమ అభిమాన జట్టు ఈసారి పక్కా ఛాంపియన్‌గా నిలుస్తుందంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 17ఏళ్ల నిరీక్షణకు ఈ ఫైనల్ మ్యాచ్‌లో పుల్‌స్టాప్ పడడం ఖాయమని కామెంట్లు చేస్తున్నారు.కాగా, జూన్ 03న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇప్పటికే ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకోగా, ఇంకో స్థానం కోసం పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ పోటీ పడుతున్నాయి. ఇందులో గుజరాత్- ముంబయి శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్నాయి. ఇందులో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ -2లో పంజాబ్‌తో తలపడాల్సి ఉంటుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

ఒకేసారి రెండు చోట్ల అగ్ని ప్రమాదం

- వెంటనే రంగంలోకి దిగిన డీఆర్ఎఫ్ బృందాలు
- ఓ వ్యక్తిని సురక్షితంగా కాపాడిన సిబ్బంది

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి): అగ్ని ప్రమాదం సమాచారం అందగానే హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. మంటల్లో చిక్కుకున్న ఓ వ్యక్తిని కాపాడాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒకేసారి రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన అగ్ని ప్రమాదాలను హైడ్రాకు చెందిన 5 డీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి మంటలు వ్యాప్తి చెందకుండా ఆపాయి. అమీర్‌పేట, సారథీ స్టూడియో సమీపం, 5 అంతస్తుల దివ్యశక్తి అపార్టుమెంట్ లోని రెండో అంతస్తులో అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని టెక్నో స్క్రిప్ట్ క్రియేషన్స్ డబ్బింగ్ స్టూడియోలో అగ్ని ప్రమాదం ఏర్పడగా.. అందులో పని చేస్తున్న 25 ఏళ్ల రాజేష్ చౌదరిని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు సురక్షితంగా కాపాడాయి. ఏసీ యూనిట్ కంప్రెషర్ పేలడంతో మంటలు వ్యాపించి మధ్యాహ్నం 3.30 గంటలకు అగ్ని ప్రమాదం ఏర్పడింది. హైడ్రా కంట్రోల్ రూమ్‌కు ఫోను రాగానే స్థానిక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావును అప్రమత్తం చేయగా.. తన వద్ద ఉన్న రెండు బృందాలతో కలిసి వెళ్లి మంటలు వ్యాప్తి చెందకుండా నిలువరించారు. ఈ లోగా.. జూబ్లీహిల్స్, అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద ఉన్న ఫైర్ ఇంజిన్లు కూడా అక్కడకు చేరుకున్నాయి. మంటల వ్యాప్తికి డబ్బింగ్ స్టూడియో సగానికి పైగా కాలిపోయి పొగలు కమ్మాయి. ఈ మంటలు పై అంతస్తులకు చేరకుండా పూర్తిగా ఆపేశారు. ఇదంతా గంటలో పూర్తి చేశారు. డబ్బింగ్ థియేటర్‌లో ఓనర్ కిషోర్‌తో పాటు.. అందులో పనిచేస్తున్న రాజేష్ చౌదరి ఉన్నారు. కిషోర్ అప్పటికే బయటకు రాగా.. స్టూడియోలో చిక్కుకున్న రాజేష్‌ను ల్యాడర్ ద్వారా పైకి వెళ్లిన డీఆర్ ఎఫ్ సభ్యుడు శ్రీకాంత్ చాకచక్యంగా కాపాడారు.

పటాన్‌చెరులో తప్పిన పెను ప్రమాదం..

పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని పాటి గ్రామంలో అను ఫర్నీచర్ గోదాంలో అగ్ని ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదం కూడా శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాతంలోనే జరిగింది. ఈ సమాచారాన్ని హైడ్రా కంట్రోల్ రూం నుంచి సమాచారం అందుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సతీష్‌రావు హుటాహుటిన 3 హైడ్రా బృందాలతో అక్కడకు చేరుకుని మంటల వ్యాప్తిని నిలువరించారు. ఫర్నీచర్ తయారీ కేంద్రంలో ఐరన్ ఫ్రేమ్‌కు వెల్డింగ్ చేస్తుండగా.. నిప్పురవ్వలు ఫోమ్ మెటీరియల్‌పై పడి మంటలు అంటుకున్నాయి. పక్కనే ఉన్న గోదాముకు కూడా వ్యాపించడంతో ఫర్నీచర్ మొత్తం మంటల్లో ఆహుతయ్యింది. భారీయెత్తున ఎగసి పడిన మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు చాలా కష్టపడాల్సి వచ్చింది. జీ ప్లస్ 3గా ఉన్న ఈగోదాము భవనం చుట్టూ ప్రహరీ ఉండడంతో మంటలు వేరే భవనాలకు అంటుకునే ప్రమాదం కొంతవరకు తప్పింది. కూకట్‌పల్లి, మాధాపూర్ నుంచి ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలనార్పడంలో తోడ్పడ్డాయి. మాధాపూర్ బ్రాండో స్కై లిఫ్ట్ ద్వారా మంటలను సిబ్బంది అదుపులోకి తెచ్చారు. గంటన్నరలో మంటలను అదుపులోకి తెచ్చి ఆర్పినట్టు రీజనల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్, ఎస్ ఎఫ్ వో సతీష్‌రావు చెప్పారు.

టార్గెట్ సింగరేణి క్వార్టర్స్

దొంగల మూతా హల్‌చల్..

- పోలీసులకు సవాల్‌గా మారిన దొంగతనాలు
- ఎండి క్వార్టర్స్‌లోని ఆరు ఇండ్లలో చోరీ
- సింగరేణి క్వార్టర్స్‌లో ఆగని దొంగతనాలు
- వారం రోజుల్లో 20ఇండ్లలో లూటీ
- భయం గుప్పెట్లో సింగరేణి కుటుంబాలు
- పట్టించుకోని అధికారులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారాయి.. సింగరేణి క్వార్టర్స్‌ను టార్గెట్‌గా తాళం వేసి ఉన్న ఇళ్లను అవలీల గా లూటీ చేస్తున్నారు.. వరుస దొంగతనాలతో సింగరేణి కుటుంబాలకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది.. సింగరేణి ఉద్యోగులు కొంతమంది రాత్రి వేళ నైట్ డ్యూటీకి వెళుతున్నారు.. ఈ పరిస్థితుల్లో ఒంటరిగా మహిళల ఇంట్లో దొంగలు చొరబడితే పరిస్థితిని ఏంటని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. సవాల్ విసిరినట్టు వరుసగా కేవలం సింగరేణి క్వార్టర్స్ లో దొంగతనాలు జరగడం పట్ల ఆందోళన చెందుతున్నారు.. ఈ దొంగతనాలతో బాధిత కుటుంబాలు భయం గుప్పెట్లో మసలుతున్నారు. కేవలం సింగరేణి క్వార్టర్స్‌ను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలు జరుగుతు న్నాయి.. అధికారుల కంటి తుడుపు చర్యలతో క్వార్టర్స్ లో దొంగతనాలు ఆగడం లేదు.. కేవలం వారం రోజుల్లోనే సుమారు 20 ఇళ్లలో దొంగతనాలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది..

1000 క్వార్టర్స్‌లో 6 ఇళ్లలో చోరీ..

జిల్లాలోని 1000 క్వార్టర్స్‌లో గల ఆరు ఇళ్లల్లో శుక్రవారం తెల్లవారు జామున దొంగలు పడ్డారు. ఎంసీ క్వార్టర్స్‌లోని రెండిళ్లలో చోరీ జరిగిన రెండు రోజులకే తాజాగా 1000 క్వార్టర్స్‌లో దొంగతనం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 1000 క్వార్టర్స్ లో గల 17వ బ్లాక్ లో దాసరి తిరుపతి, 16వ బ్లాకులో అడుప భరత్, 31వ బ్లాక్ లో జబ్బ శ్రీకాంత్, మేదర్ వినోద్ తో పాటు మరో రెండు ఇళ్లలో చోరీ జరిగింది. ఆయా ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి బంగారం, టీవీ, బైక్, వంట గిన్నెలు, హెూమ్ థియేటర్, ట్యాబ్, నిత్యవసర సరుకులు ఎత్తుకెళ్లారు. కేవలం తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేసుకొని ఈ ఇళ్లల్లో దొంగతనం జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దాసరి తిరుపతి ఇంటి ముందు సీసీ కెమెరా ఉన్నప్పటికీ సీసీ కెమెరాలు తొలగించి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్ ఇంట్లో ఉన్నా, తిరుపతి సెల్లుకు లింకు ఉండడంతో సెల్లు ద్వారా దొంగ వచ్చిన తీరును పసిగట్టి తెల్ల వారుజామునే ఇంటికి చేరుకున్నారు. ఆలోపే దొంగలు తమకు కావల సిన అన్ని ఎత్తుకొని వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించి, క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. అయితే గత కొద్ది రోజులుగా సింగరేణి క్వార్టర్స్ లోనే వరుసగా దొంగతనాలు జరగడం సింగరేణి కుటుంబాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. సింగరేణి కార్మికులు ఉంటున్న క్వార్టర్స్‌కు పగడ్బందీగా సెక్యూరిటీ నిర్వహించకపోవడం, దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోక పోవడం కారణంగా దొంగతనాలు పెట్రేగిపో తున్నాయని సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.

జిల్లాలో వరుస దొంగతనాలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సీసీ కెమెరాలు అమర్చి దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో జిల్లాలో వరుసగా దొంగతనాలు చేస్తూ దొంగలే పోలీసులకు సవాల్ విసురుతున్నారు. ముఖ్యంగా సింగరేణి క్వార్టర్స్ లో తాళం వేసి ఉన్న ఇళ్లనే ప్రధానంగా టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడడం స్థానికంగా సంచలనంగా మారింది. వారం రోజుల్లోనే సింగరేణి క్వార్టర్స్ లో సుమారు 20 ఇళ్లలో చోరీకి పాల్పడడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. జిల్లా కేంద్రం శివారు కలెక్టర్, ఎస్పీ లు ఉండే నివాసాల వెనుకాలే ఉన్న సింగరేణి క్వార్టర్స్ లో రెండు ఇళ్లలో చోరీ జరిగిన, మూడు రోజుల్లోనే శుక్రవారం 1000 క్వార్టర్స్ లో ఆరు ఇళ్లలో దొంగతనం జరిగింది. ఈ విషయాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
31 మే 2025

అందాల పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి

- మిస్ వరల్డ్ అందాల పోటీలు-మార్కెట్ రాజకీయాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : అందాల పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని వక్తలు అన్నారు. 72వ మిస్ వరల్డ్ అందాల పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విషయం తెలిసిందే. మహిళల శారీరక కొలతలు, అంగాంగ ప్రదర్శనలు చేసే వేదికలుగానే ఈ పోటీలు కొనసాగుతున్నాయని, ఈ పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నాయని వక్తలు తెలిపారు. వారిని మార్కెట్లో ఒక వస్తువుగా దిగజార్చే విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నాయన్నారు. మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో "అందాల పోటీలు-మార్కెట్ రాజకీయాలు" అనే అంశం పైన ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మేధావులు, రచయిత్రులు కళాకారులు, ప్రజాస్వామ్య వాదులు హాజరయ్యారు. ఇటీవల మిస్ ఇంగ్లాండ్ "మిల్లా మాగీ" సన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "అందాల పోటీలో పాల్గొంటున్న వారిని ఎగ్జిబిషన్లో బొమ్మలుగా చూశారని" సంచలన ఆరోపణ చేశారని, నిర్వాహకులతోట, అతిథులతో గంటల తరబడి గడపాలని, వారి ముందు ర్యాంప్ వాక్ చేయాలని, ఎప్పుడూ బాల్ గౌన్ ధరించాలని తమను ఒత్తిడి చేశారని ఆమె బాధను వ్యక్తం చేశారు. ఆ సమయంలో తానొక వేశ్యనా! అనే భావన కలిగిందంటూ ఆవేదన చెందారని, ఈ పరిస్థితుల్లో తన ఆత్మగౌరవాన్ని చంపుకోలేకనే అందాల పోటీల నుండి వైదొలిగినట్లు ప్రకటించింది. ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న మిల్లా మాగీని యావత్ మహిళా లోకం అభినందించాలని పిలుపునిచ్చారు.

ఈ అందాల పోటీల తెరవెనుక ప్రయోజనాల గురించి చాలాకాలంగా మహిళా సంఘాలు చెబుతున్న విషయాలనే మిల్లా మాగీ ప్రకటన ధృవీకరించింది. పత్రికలు, మీడియాలో అందమైన కథనాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ పోటీల్లో అశ్లీలత, అసభ్యత, అనైతికత ఉంటుందని ఇప్పుడు తేట తెల్లమైంది. దీంతో కంగుతిన్న రాష్ట్ర ప్రభుత్వం ఆమె ఆరోపణలు వాస్తవం కాదని సమర్థించుకునే ప్రయత్నం చేస్తోందని, మహిళల ఆత్మగౌరవానికి ఈ అందాల పోటీలు ప్రతీక అనీ, ప్రపంచ పటంలో తెలంగాణ పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రభుత్వం చెబుతున్నా... మిల్లా మాగీ ఆరోపణలతో ఈ పోటీల డొల్లతనం బట్టబయలైందని తెలిపారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, చేనేత పరిశ్రమకు చేయూత ఇచ్చేందుకు, పర్యాటక రంగం అభివృద్ధికి ఈ మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ ఈ పోటీల అసలు ఉద్దేశం కాస్మొటిక్ కంపెనీలకు వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదించుకునే అవకాశం కల్పించడమే. ఇలాంటి అందాల పోటీలను రద్దు చేయాలంటూ ఏర్పడిన మహిళా, విద్యార్థి, యువజన సంఘాల ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. ఇళ్లు, కార్యాలయాల్లో నిర్బంధించారు. అందాల పోటీలకు వ్యతిరేకంగా కొద్దిరోజులుగా జరుగుతున్న ఐక్యవేదిక నిరసనలను రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా అణిచివేస్తోంది. మిల్లా మాగీ విమర్శల తర్వాతైనా ప్రభుత్వం అందాల పోటీల పై పునరాలోచన చేయాలి. ఈ నెల 31న జరిగే గ్రాండ్ ఫినాలేని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్న అందాల పోటీలను బహిష్కరించాలని, మహిళలను మార్కెట్ వస్తువుగా దిగజారుస్తున్న అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కరీంనగర్ నుంచే నాపై దాడి

- బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు
- కవిత వ్యాఖ్యలకు సమర్థన

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది.కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

ఏసీ కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

పాక్ ఎజెండాను మోస్తున్న కాంగ్రెస్

- సిఎం రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- మండిపడ్డ బిజెఎల్‌పినేత మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు- ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే- పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాధేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రాహుల్‌ను విమర్శించే స్థాయా నీది?

- ఎంపి రఘునందన్‌పై జగ్గారెడ్డి విమర్శలు

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై రఘునందన్ రావు పరిధి దాటి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో జగ్గారెడ్డి మాట్లాడారు. ఏది పడితే అది మాట్లాడవద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మొట్టికాయలు వేస్తే.. రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతు న్నారని చెప్పారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ చరిత్ర గురించి రఘునందన్‌కి ఏం తెలుసని జగ్గారెడ్డి ప్రశ్నించారు. 544 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని గుర్తుచేశారు. రఘునందన్ ఇంకోసారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని హెచ్చరించారు. బీజేపీ నేతలు చిల్లరగా మాట్లాడితే తాను ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. పీఏసీ కమిటీ-లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకి ఏ కమిటీ-లో అవకాశం ఇచ్చినా సంతోషమేనని తెలిపారు. గాంధీ భవన్‌లో ఏ చిన్నపదవి ఇచ్చినా చేస్తానని స్పష్టం చేశారు. సీనియర్లకు అడ్వైజరీ కమిటీలో చోటు కల్పించడం మంచి పరిణామమని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

గిరిజన గ్రామానికి రాచబాట

- ఇచ్చిన హామీ మేరకు రహదారి నిర్మాణం
- వెల్లడించిన ఏపీ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి, మే 30 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు పవన్ పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ÷ఏ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఃఓఆకః ఆక పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు- తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

స్వామినాథన్ కమిటి సిఫారసులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- తెలంగాణ రైతు సంఘం

2025-26 ఖరీఫ్ సీజన్ కోసం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పి) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన మరో ద్రోహమని, స్వామినాథన్ కమిటి సిఫారసులను విస్మరించిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్ తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం రూ. 2.07 లక్షల కోట్ల ఎంఎస్పీ ప్యాకేజీని ఆమోదించడం ద్వారా రైతులకు పెద్ద ఉపశమనం కలిగించామని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందని, ప్రజలను తప్పుదారి పట్టించడానికి బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సంఖ్యలను తారుమారు చేసి వాస్తవాలను దాచిపెట్టిందని తెలిపారు. డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతుల కమిషన్ 2006 నివేదికలో రైతులు వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) కంటే కనీసం 50% ఎక్కువ గిట్టుబాటు ధరలు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొందని, అయితే, 19 సంవత్సరాల తర్వాత కూడా ఇవి వాగ్దానాలుగానే ఉన్నాయన్నారు. ప్రకటించిన ఎంఎస్పీ కాగితాలకే పరిమితమైంది. ప్రకటించిన ఎంఎస్పీ, రైతులు పొందే ధర మధ్య భారీ వ్యత్యాసం ఉంది. సాగు ఖర్చు సర్వే ప్రకారం వరి రైతులు అందుకున్న సగటు ధర 2021-22లో ఎంఎస్పీ ఎ2 ం ఎఫ్ఎల్ (ప్రాథమిక ఖర్చు, కుటుంబ శ్రమ) కంటే 36% తక్కువగా ఉంది. 2021-22లో తెలంగాణలో కంది రైతులు అందుకున్న సగటు ధర ఎంఎస్పీ కంటే 11% తక్కువగా ఉంది. దీని అర్థం ఎంఎస్పీ ప్రయోజనాలు చాలా మంది రైతులకు చేరడం లేదు. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఎంఎస్పీపై దీర్ఘకాలిక సంఖ్యలు దాదాపు అన్ని పంటలకు, ముఖ్యంగా వరికి నిజమైన ఎంఎస్పీ వృద్ధిలో మందగమనాన్ని చూపిస్తుంది. ఉదాహరణకు 2004-05, 2013-14 మధ్య వరి ఎంఎస్పీ సంవత్సరానికి 1.17% చొప్పున పెరిగింది. ఇది 2014-15 నుండి 2025-26 మధ్య సంవత్సరానికి 0.53%కి తగ్గింది. అధ్యయనం చేసిన 16 పంటలలో 9 పంటలు 2014-15, 2025-26 మధ్య ఎంఎస్పీ వృద్ధిలో తీవ్ర మందగమనాన్ని చూపించాయని తెలిపారు. నిజం ఏమిటంటే వరి ఎంఎస్పీ క్వింటాలుకు కేవలం రూ. 69 పెరిగింది. సిఎసిపి అంచనా వేసిన జాతీయ సగటు ధర ప్రకారం వరికి సి2ం50% ధర క్వింటాలుకు రూ. 3,135, కానీ ప్రకటించిన ఎంఎస్పీ కేవలం రూ. 2,369, అంటే క్వింటాలుకు రూ. 766 నష్టం. తెలంగాణలో రూ. 3673 ఎంఎస్పీ సిఫార్సు చేసింది. సిఎసిపి ప్రకారం 2023-24లో భారతదేశం అంతటా 17.3 శాతం వరి రైతులు మాత్రమే ఎంఎస్పీ వద్ద సేకరణ ప్రయోజనం పొందారు. 5 శాతం కంటే తక్కువ మంది రైతుల నుండి వరిని సేకరించారు. చాలా రాష్ట్రాలు సిఎసిపి ఖర్చు అంచనాల కంటే ఎక్కువ ఖర్చులను నివేదించాయి. '2023-24 వ్యవసాయ గణాంకాలు' ఆధారంగా సేకరణ స్థాయికి ఎంఎస్పీ పెరుగుదలకు మధ్య సమన్వయం లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. కంది ఉత్పత్తిలో 0.23 శాతం, వేరుశనగ ఉత్పత్తిలో 0.72 శాతం, పత్తి ఉత్పత్తిలో 9.3 శాతం మాత్రమే సేకరించారు. కనీస మద్దతు ధరలను సవరించి రైతులకు లాభసాటి ధర అందే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు.

ఏపీలో మళ్లీ పదో తరగతి పరీక్షల మూల్యాంకనం

అమరావతి, మే 30 (జనంసాక్షి): పదోతరగతి పరీక్ష జవాబు పత్రాల పునర్ మూల్యాంకనంలో లోటుపాట్లంటూ వచ్చిన వార్తలకు సంబంధించి ఏపీ విద్యాశాఖ (శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ వ్యవహారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎవల్యూషన్‌లో పొరపాట్లు చేసినట్లు గుర్తించింది. పదోతరగతి పేపర్లు దిద్దిన ఐదుగురు ఎవల్యూవేటర్లను సస్పెండ్ చేస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రీవెరిఫికేషన్- 64,251, రీకౌంటింగ్- 2112 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 55,118 పేపర్లు.. 24,550 మంది విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. మూల్యాంకనంలో నిర్లక్ష్యం వహించినట్లుగా భావించిన 144 పేపర్లు ఒక మార్కు తేడాతో వచ్చినవేనని విద్యాశాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా ఒకటి లేదా ఎక్కువ మార్కులు వచ్చినా ఎవల్యూవేటర్లు పట్టించుకోకుండా లెక్కించినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. మార్కులను వేసే సమయంలో తప్పులు ఎక్కువగా దొర్లినట్లు విద్యాశాఖ గుర్తించింది. రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫలితాలు జూన్ 1వ తేదీన ఫైనల్ చేస్తామని విద్యాశాఖ వెల్లడించింది.

టీజేఎఫ్ రజతోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్ వేదికగా నేడు జరుగనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు శుక్రవారం టీజేఎఫ్ వ్యవస్థాపకులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ఎ. రమణ కుమార్, టీయుడబ్ల్యుజే రాష్ట్ర కోశాధికారి యోగానంద్, సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్‌తోకలిసి పరిశీలించారు. సభా నిర్వహణ ప్రధాన ప్రాంగణం, వేదిక, భోజన ఏర్పాట్లను పరిశీలించారు.

కవిత పంచాయతీలో బిజెపిని ఎందుకు లాగుతారు?

- బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు
- దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెల్లగక్కాలి
- పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు

హైదరాబాద్, మే 30(జనంసాక్షి) : కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్‌లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్ధంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్ధలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముందన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370